




18 వ వసంతంలోకి

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 18 సెప్టెంబర్ 2024 పేజీలు 16


### జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో

# ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

## ముఖ్య అతిథిగా కమిషనర్‌తో కలిసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జాతీయ పతాకం ఆవిష్కరణ



**హైదరాబాద్, మేజర్ న్యూస్** : : (సిటీ ప్రతినిధి): ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆమ్రపాలి కాట తో కలిసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ పోలీసుల వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడు తూ... భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడాదైనా స్వేచ్ఛ కోసం ఎదురుచూస్తున్న తెలంగాణ జాతిచేసిన పోరాటం, రాజరిక పాలన నుంచి విముక్తి పొందిన రోజు సెప్టెంబర్ 17 అని తెలిపారు. తెలంగాణప్రజల స్వయం పాలనలో దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని, అభివృాఎద్ధి సంక్షేమం పథకాలను అమలుచేస్తూ ఆర్థిక అభివృాఎద్ధికి దోహదపడే విధంగా ప్రణాళికలు రచించి ప్రభుత్వ పథకాలనుప్రజలకు చేరువలో తీసుకుపోయిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోని ఆదర్శంగానిలిచిందని చెప్పారు.ప్రజాపాలన కార్యక్రమంలో 6 గ్యారంటీల అమలుకు ప్రజలు అర్జి పెట్టుకొనేందుకు అవకాశంఇచ్చామని, ఆ దరఖాస్తులని పరిశీలన చేసి అర్హత గల కుటుంబాలకు ప్రభుత్వ ప్రయోజనంపొందుటకు యోగ్యత కల్పించారని తెలిపారు. ముఖ్యంగా 500 రూపాయలకే వంట గ్యాస్ తో పాటుగా పేద ప్రజలకు విద్యుత్బిల్లుల చెల్లింపు భారం అవుతుందనే ఉద్దేశ్యంలో 200 యూనిట్ల వరకు ఉచితంగా అందించి, మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగాఉచిత రవాణా బస్సు సౌకర్యం కల్పించిందని తెలిపారు. మహిళలకు,విద్యార్థి లోకానికి,ఒక అన్నయ్యగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఒకే ఒక్కడని మేయర్ తెలిపారు.ప్రజాపాలన సందర్భంగా జిహెచ్ ఎంసి వ్యాప్తంగా 28 డిసెంబర్ 2023 నుండి 6 జనవరి 2024వ రకు నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా ఒక వార్డులో 4 కౌంటర్లు ఏర్పాటు చేసిఅందులో మహిళలకు మిగతా 2లో



### భాగ్యనగరంలో ఘనంగా

# గణేష్ నిమజ్జనం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: భాగ్యనగరంలో గణేష్ నిమజ్జనం కన్నుల పండువగా సాగుతోంది. వేలాది విగ్రహాలు గంగమ్మ ఒడికి చేరుతున్నాయి. నిమజ్జనం సందర్భంగా ట్యాంక్‌బండ్ పరిసరాలు సందడిగా మారాయి. ఇసుకేస్తే రాలనంతగా భక్తులు తరలిరావడంతో కోలాహలం నెలకొంది. హుస్సేన్‌సాగర్‌లో ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనాన్ని కనులారా వీక్షించేందుకు భారీగా తరలివచ్చారు. దీంతో ట్యాంక్‌బండ్ ఎన్టీఆర్ మార్గ్, తెలుగుతల్లి ఫ్లైవోవర్, సచివాలయం, ఐమాక్స్ మార్గాలు క్రిక్కిరిసిపోయాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘనలు జరగకుండా హుస్సేన్‌సాగర్ పరిసరాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

### ఘనంగా విశ్వకర్మ భగవానుని

# యజ్ఞ మహోత్సవం

### విశ్వకర్మ లడ్డుని 36వేలకి వేలం పాడిన అయిల సంతోష్



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ సోమ సుందరం వీధిలోని శ్రీ విశ్వకర్మ సంఘ భవనంలో మంగళ వారం విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ధ్వజారోహణము, జ్యోతి ప్రజ్వలన, శ్రీ మహాగణపతి పూజ, విశ్వకర్మ భగవానుని యజ్ఞం, ఊరేగింపు అనంతరం మహా నైవేద్యం, ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుని తులం బంగారం బిళ్ళతో కూడిన లడ్డు ప్రసాదాన్ని వేలం పాట నిర్వహించగా ఈ వేలంలో విశ్వకర్మీయులు అధిక సంఖ్యలో పాల్గొనగా సంఘ సంయుక్త కార్యదర్శి అయిల సంతోష్ 36వేలకు కైవసం చేసుకున్నారు. చిన్నారులు ఆరాధ్య, అభినయాలు ఆలపించిన కీర్తనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గౌరవ సలహాదారులు మిగతా 2లో

# అభివృద్ధి పనుల పరిశీలన

## పీఏసి చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



మాదాపూర్,మేజర్ న్యూస్ : ప్రజలకు ఇబ్బంది కలగకుండా అభివృాఎద్ధి పనులను చేపట్టాలని పీఏసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ గోకుల్ ప్లాట్స్ కాలనీ లో రూ. 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణం పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఆయన పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ. .కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డివిజన్ లో అనేక అభివృాఎద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఆయా ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మిగతా 2లో

# వివిధ పేర్లతో సెప్టెంబర్ 17 దినోత్సవ వేడుకలు

## విమోచనము, విలీనం, ప్రజా పరిపాలనా దినోత్సవం

ఆల్వాల్, మేజర్ న్యూస్ : నిజాం నిరంకుశ పాలనలో రాజాకార్ల దురాగతాలను,పైషాచ్చిక విక్కృఎత దుశ్చర్యలనుండి హైదరాబాద్ సంస్థానం ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న కర్నూల్, కర్ణాటక రాష్ట్రం లోని గుల్బర్గా, బీదర్ లతో కలసి నిజామ్ పాలనలోనే ఉండేవి. నిజాం హైదరాబాద్ ను ప్రత్యేక రాష్ట్రం /సంస్థా నంగా ప్రకటించుకొని నిరంకుశ పాలన కొనసాగించారు. ఆయన ఆదినం లో పనిచేసే రాజాకారులు అనేక పైషాచ్చిక చర్యలకు పాల్పడుతూ, అమాయకుల ప్రాణాలు తీస్తూ,మహి ళలను చరబడుతూ రక్తవుటేరులను పారిస్తున్న క్రమం లో వారి దురాగతాలను అడ్డుకొని ఏదురోడ్డి నిలిచిన దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగీ వంటి, కొమురం భీమ్ లాంటి పోరాటయోధుల పోరాటం సాగిస్తున్న క్రమం లో భారత స్వాతంత్ర పోరాటం తో దిగివచ్చిన బ్రిటిష్ సర్కార్. ఆగస్టు 15,1947 న స్వాతంత్ర్యం ప్రకటించింది. ఆ సందర్భంగా యావత్ భారత దేశం సంబరాలు జరువుకుంటున్న సమయం లో నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థనం లో ఉన్న ప్రజలు మాత్రం ఎలాంటి స్వేచ్ఛ లేక రాజాకార్లకు భయపడుతూ క్షణం క్షణం భయం తో బ్రతుకుతున్న సమయం లో రాజాకార్లకు వ్యతిరేకంగా విరోచ్చిత పోరాటం చేస్తున్న సాయుధ రైతాంగా పోరాటం సాగుతున్న తరుణం లో భారత ప్రభుత్వం లో హోమ్ మంత్రి గా ఉన్న సర్దార్ వల్లభ భాయ్ పటేల్ మిలిటరీ యాక్షను కు పూనుకోవడం జరిగింది. విధిలేని పరిస్థితుల్లో భారత్ సర్కార్ సేనలకు లొంగిపోయిన నిజామ్ సెప్టెంబర్ 17, న హైదరాబాద్ సంస్థా నం లేదా రాష్ట్రానికి విముక్తి కలిగించి,విశాల స్వతంత్ర భారత దేశం లో విలీనం చేశారు.ఇక్కడే సెప్టెంబర్ 17, అనేక చర్చలకు తెరలేపింది. సెప్టెంబర్ 17, ను విలీనం దినంగా జరుపా లని కొందరు లేదు విమోచన దినంగా జరుపాలని కొందరు వాదనలు లేవదిశారు. నిజానికి ఎందరో వీరుల ప్రాణ త్యాగం చేసి హైదరాబాద్ సంస్థనాని నిజామ్ నుండి విముక్తి కలిగించిన వారి త్యాగల వల్లనే తెలంగాణ హైదరాబాద్ రాష్ట్రనికి విముక్తి కలిగింది కాబట్టి వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ విమోచన దినంగా జరుపాలని జరుపడమే వారి త్యాగాలను గుర్తించినట్లవుతుంది.. విలీననికి, విమోచనానికి పెద్ద తేడా లేకపోయినా మెజారిటీ ప్రజల అభిప్రాయం మేరకు సెప్టెంబర్ 17, ను విమోచన దినంగానే జరుపాలని భావిస్తూ భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఆల్వాల్ లో జాతీయ పాతాకాన్ని ఎగురావేశారు. తెలంగాణ లో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం , రాష్ట్ర ముఖ్యమంటేయ్ రేవంత రెడ్డి సెప్టెంబర్ 17, ను ప్రజా పరిపాలన దునిత్సవంగా జరుపాలని ఆదేశాలను జారీ చేసి, అన్ని ప్రభుత్వ కార్యాలయా లపై జాతీయ జెండా ను ఎగురావేశారు. ఆల్వాల్ జి. హెచ్. ఎమ్. సి., కార్యాలయం లో ఉప -కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి జాతీయ పాతాకాన్ని ఎగురావేయగా, ఇతర ప్రభుత్వ కార్యాలయాలపై ఆయా అధికారులు జాతీయ జెండాలను ఎగురావేశారు. తెలంగాణ జనసమితి సెప్టెంబర్ 17, ను విలీన దినోత్సవమ్ గా దయాకర్ ఆధ్వర్యంలో నాయకులు జాతీయ జెండా ఎగురవేశారు.

## తెలంగాణ అస్తిత్వాన్నే కాలరాస్తున్న సీఎం రేవంత్ రెడ్డి : డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవహేళన చేస్తూ, తెలంగాణ అస్తిత్వాన్నే కాలరాస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలే బుద్దిచెబుతారని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలువు మేరకు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానందల సూచనలు మేరకు నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ రాజీవ్ గృఎహకల్పలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ హాజరై తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ సచివాలయం ఎదురుగా గత ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు కోసం కేటాయించిన స్థలంలో ప్రభుత్వం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తెలంగాణ అమరుల త్యాగాలను, తెలంగాణ ప్రజలను అవమానించడమేనన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, గాజుల సుజాత, రఘూవేంద్ర రావు, జ్యోతి నర్సింహా రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహా రెడ్డి, నాయకులు సాంబ శివ రెడ్డి, దశరథ్, కుమార్ రెడ్డి, బిక్షపతి, ముత్యాలు, మేకల మధు, జలగం చంద్రయ్య, గౌస్ భాయ్, మహిళా నాయకులు సరస్వతి, మంజుల, యువ నాయకులు లింగయ్యత్ శివ, తొంట చందు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## సంఘ సేవకుడు ఠాకూర్ సురేందర్ సింగ్‌ను సత్కరించిన రాజేందర్‌కుమార్ జైస్వాల్

అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః ముస్లీంజంగ్ బ్రిడ్జి ధర్తి మాత దేవాలయం ఏదురుగానున్న భారీ మహరాణా ప్రతాప్‌సింగ్ విగ్రహ వ్యవస్థాపకులు,ప్రముఖ సంఘ సేవకులు ఠాకూర్ సురేందర్ సింగ్‌ను కుందన్‌లాల్ జైస్వాల్ సిర్‌మోరియా ట్రస్ట్ అధ్యక్షులు, సంఘ సేవకులు రాజేందర్‌కుమార్ జైస్వాల్ ప్రత్యేకంగా ఠాకూర్ సురేందర్‌సింగ్‌ను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్‌కుమార్ జైస్వాల్ మాట్లాడుతూ ముస్లీంజంగ్ బ్రిడ్జివద్ద ఏర్పాటు చేసిన భారీ మహరాణా ప్రతాప్ సింగ్ విగ్రహాన్ని ఎంతో సుందరంగా,అద్భుతంగా తీర్చిదిద్ది,ప్రతిష్టించడంలో ఠాకూర్ సురేందర్‌సింగ్ ఎంతో కీలకపాత్రను పోషించడం ఎంతో అభినందనీయమన్నారు. జంట నగరంలోనే మహరాణా ప్రతాప్ సింగ్ విగ్రహాన్ని ఎంతో అద్భుతంగా విగ్రహాన్ని ముస్లీంజంగ్ బ్రిడ్జివద్ద ఏర్పాటు చేయడం ఎంతో గర్వకారణమని ఆయన చెప్పారు.



## శేరిలింగంపల్లిలో గణనాథులను దర్శించుకున్న పీఏసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోకవర్గంలోని పలు డివిజన్ కొండాపూర్ డివిజన్,గచ్చిబౌలి డివిజన్ లలో కాలనీ అసోసియే షన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో గణనాథులను పీఏసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ సోమవారం రాత్ర కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ స్థానిక కాలనీ వాసులతో కలిసి దర్శిం చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమ ంలో పాల్గొన్నారు.ఈ సందర్భ ంగా ఆయన మాట్లా డుతూ ఆ గణనాథుని ఆశీస్సు లు ప్రతిఒక్కరిపై ఉండాలని, అష్టైశ్వర్యాలతో, ఆయు రారోగ్యాలతో ఉండాలని ఆ గణనాథుని వేడుకునట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, అప్పిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయి బాబు, అష్రాఫ్, కరీం,మంత్రిప్రగడ సత్యనారాయణ , రాజు నాయక్, అనిల్,సురేష్ నాయక్ ,శ్రీశైలం, వేణు గోపాల్ రెడ్డి, నగేష్, అష్రాఫ్, కరీం , ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో

## ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**మొదటి పేజి తరువాయి :**వికలాంగులకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి, ప్రజలకు లబ్ధి చేకూరేపథకాల అమలు కోసం దరఖాస్తు స్వీకరించడం జరిగిందని తెలిపారు. 150వార్డులలో 600 కౌంటర్లు ఏర్పాటు చేసి, 10 వేల మంది సిబ్బందితో పాటుగా వాలంటీర్లను వినియోగించడం జరిగిందని, కౌంటర్వద్దకు వచ్చిన ప్రతి దరఖాస్తును తీసుకొని, సర్కిల్ వారీగా కంప్యూటరైస్ చేయడమైనదని తెలిపారు. ప్రజాపాలనలో26,48,521 లక్షల కుటుంబల నుండి 24,74,325 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, అందులో అభయ హస్తం 19,01,256 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, స్వీకరించినప్రజాపాలన దరఖాస్తులో సవరణ కోసం 30 సర్కిల్లలోని వార్డు కార్యాలయాల్లో సేవకేంద్రాలను ఏర్పాటు చేసి అర్హులైన వారికి అభయ హస్తం ద్వారా లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ప్రజా పాలన కోసంప్రతి జిల్లాలో ప్రభుత్వ సెలవు మినహా ప్రతి సోమవారం జిహెచ్ఎంసి లో కూడా ప్రజావాణినిర్వహించి అధికారుల భాధ్యతతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజా ప్రభుత్వానికి ప్రజల సహకారం ఎప్పటికీ ఉండాలని మేయర్ కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి, ఎల్బి నగర్ జోనల్ కమిషనర్లు అపూర్వ చౌహన్, హేమంత్ కేశవ్ పాటిల్, అడిషనల్ కమిషనర్లు యాదగిరి రావు, నళిని పద్మావతి, పంకజ, సరోజ, సి సి పి శ్రీనివాస్, అడిషనల్ సిసిపి గంగాధర్, విజిలెన్స్ అడిషనల్ ఎస్.పి శ్రీనివాస్, ఎ.సి.పి సుదర్శన్, సి.ఎం అండ్ హెచ్.ఓ డా. పద్మజ, జాయింట్ కమిషనర్లు ఉమా ప్రకాష్, జయంత్, మహేష్ కులకర్ణి, చీఫ్ ఎంటమాలజిస్ట్ డా. రాంబాబు, ఎస్.ఈ రత్నాకర్, ఆయా విభాగాల ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన

**మొదటి పేజి తరువాయి :**

అభివృఎద్ధికి కృఎషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవం తమైన ప్రయాణానికి బాటలు వేస్తామని ఎమ్మెల్యే గాంధీ చెప్పారు.రద్దీ ప్రాంతాల లో ట్రాఫిక్ తగ్గించడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేసి అనేక ఫ్లై ఓవర్ లు, రోడ్లు,లింక్ రోడ్లు పూర్తి చేశారని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమ ంలో గోకుల్ ప్లాట్స్ నాయకులు సాంబశివరావు, బ్రిక్ శ్రీనివాస్ ,గుమ్మడి శ్రీనివాస్,పితాని శ్రీనివాస్, సంజీవ రెడ్డి, శివాజీ,బ్రాఎందరావు, సాంబయ్య, ప్రభా కర్, కృఎష్ణ, అష్రాఫ్, కరీం మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవం



**మొదటి పేజి తరువాయి :** బుద్దారం సుధాకర్ చారి, పోలాస గిరి కృఎష్ణ, రాష్ట్ర సంఘ నాయకులు దుబ్బాక కిషన్ రావు, మధన్ మోహన్ చారియలతో పాటు ప్రతి ఏటా పెద్ద ఎత్తున పాల్గొంటున్న విశ్వబ్రాహ్మణులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సంఘ అధ్యక్షులు గోపాలపురం ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గిర్మాపురం భాస్కర్ చారి, ఉపాధ్యక్షులు కటకం చక్రపాణి, కోశాధికారి బోనాల శ్రీనివాస్, సాంఘిక సంక్షేమ శాఖ చైర్మన్ బౌరంపేట వీరాచారి ఇతర కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను గావించారు.

## తొలిసారిగా ఓల్డ్ బోయిగూడ ఫ్రెండ్స్ అసోసియేషన్ లడ్డు 1,01,000 వేలం పాట



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్: సికింద్రాబాద్ ఆర్పి రోడ్ లో ఓల్డ్ బయోడా ఫ్రెండ్స్ అసోసియేషన్ గత 40 సంవత్సరాలుగా పైగా వినాయకుడిని వాళ్లకి అనుకున్నా రూపంలో ఏర్పాటు చేసుకొని పూజలు చేయడం జరుగుతుం. సికింద్రాబాద్ ఆర్పీ రోడ్డు ఓల్డ్ బోయిగూడా ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొలిసారి గణపతి లడ్డూ వేలం పాట నిర్వహించారు. స్థానికులు వేలంపాట కు ఆసక్తి కనబరిచారు. వేలం లో స్థానికులు .రూపేష్ కుమార్ గారు . ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ రాణిగంజ్, పొద్దుటూరి రంగనాథ్ గారు హనుమాన్ కోకోనట్ మోండా మార్కెట్ 1,01,000లకు వేలంపాటలు గణేష్ లడ్డూని దక్కించుకున్నారు.

# బానిసత్వానికి చరమగీతం పాడిన రోజు

**●ఆప్ కార్యాలయం ఎదుట ఎగిరిన మువ్వన్నెల జెండా ● మట్టి మనుషుల తిరుగుబాటుతోనే నిజాం సర్కార్ నేలమట్టం ● ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బానిసత్వానికి బలైపోయిన మట్టి మనుషుల తిరుగుబాటుతోనే నిజాం సర్కార్ నేలమట్టం అయిందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయం వద్ద తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా మంగళవారం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ దిడ్డి సుధాకర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... బాంచెన్ దొర కాళ్లు మొక్కుతా అన్న జనమే , బరిగీసి నిలిచారని, బండెనక బండి కట్టి .. పదహారు బండ్లు కట్టి .. ఏ బండ్ల పోతావ్ కొడుకో.. నైజాం సర్కరోడా అంటూ నినదించి, భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాయుధ పంథాను సాగించి నిరంకుశ నిజాం పాలనను అంతం చేసారని గుర్తు చేసారు. దోపిడీ, అక్రా ఎత్యాలకు పాల్పడుతున్న రజాకార్లను, దేశముఖ లను, దొరలను ఉరికించి కొట్టిన చరిత్ర తెలంగాణ గడ్డ సొంతం అని, దొడ్డికొమరయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగి వంటి వారు తొలితరం అమరులుగా నిలిచారని, వారి పోరాట స్ఫూర్తితోనే ప్రజాసమస్యలపై పోరాటాలు నిర్వహించాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆప్ శ్రేణులకు పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్రా రాములు గౌడ్, మహిళా వింగ్, అధ్యక్షురాలు హేమాజిల్లోజు, డాక్టర్స్ వింగ్ అధ్యక్షురాలు డాక్టర్ లాక్ష్యా నాయుడు, ఫైనాన్స్ సెక్రటరి సోహైల్, అధికార ప్రతినిధి జావీద్ షరీఫ్, దివ్యాంగ వింగ్ అధ్యక్షులు దర్శనం రమేష్, నేతలు కొడంగల్ శ్రీనివాస్, మౌనికా గాజుల, అహసాన్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# రీ-ఇన్వెస్ట్ 2024 కీలక పారిశ్రామిక దిగ్గజాలు, ఆవిష్కర్తలతో గ్రీన్ హైడ్రోజన్ ఎజెండాను ప్రవేశపెట్టిన గుజరాత్

హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారత ప్రభుత్వ నూతన, వునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ, గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ అండ్ ఎక్స్ పో (రీ-ఇన్వెస్ట్ 2024) నాలుగో ఎడిషన్ను 2024 సెప్టెంబర్ 16 నుంచి 18 వరకు గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్లోని మహాత్మా మందిర్లో విజయవంతంగా నిర్వహించింది. 'గుజరాత్ లో గ్రీన్ జాబ్స్ ద్వారా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని వేగవంతం చేయడం' అనే అంశంపై సెప్టెంబర్ 16న జరిగిన సీఈఓ రౌండ్ టేబుల్ చర్చ ఈ ప్రతిష్ఠాత్మక శిఖరాగ్ర సదస్సులో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. భారతదేశవు జాతీయ హరిత హైడ్రోజన్ మిషన్ కు దోహదపడే ప్రయత్నాలలో భాగంగా గుజరాత్ ప్రభుత్వం ఈ కీలక సమావేశాన్ని నిర్వహించింది. వునరుత్పాదక ఇంధన రంగంలో గుజరాత్ చాలా కాలం నుంచి ముందంజలో ఉంది. హరిత హైడ్రోజన్ విప్లవం లోనూ ముందంజలోనే ఉంది. ఈ రాష్ట్రానికి దేశీయంగా హైడ్రోజన్ డిమాండ్ గణనీయంగా ఉంది. దాంతోపాటు తగినంత వునరుత్పాదక ఇంధన సామర్థ్యం, ప్రత్యేక పంపిణీ కారిడార్, గ్రీన్ హైడ్రోజన్ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన భారీ భూ వనరుల్లాంటి సామర్థ్యాలన్నీ



తగినంతగా ఉన్నాయి. గుజరాత్ ప్రభుత్వ ఇంధన, పెట్రోకెమికల్స్ విభాగం అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్ జె హైదర్ అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో గ్రీన్ హైడ్రోజన్ ఎకోసిస్టమ్ ను ముందుకు తీసుకెళ్లడానికి గుజరాత్ అనుసరించాల్సిన వ్యూహాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించారు. జాతీయ హరిత హైడ్రోజన్ మిషన్ లో గుజరాత్ కీలక పాత్ర పోషించే సామర్థ్యాన్ని ఈ సమావేశం నొక్కిచెప్పింది.

# నిమజ్జనానికి తరలిన గణనాధులు



మౌలాలి, మేజర్ న్యూస్: గణేష్ నవరాత్రి ఉత్సవాలను వురస్కరించుకుని మౌలాలి వెంకటేశ్వర నగర్ లో జై భవానిఅసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలోని వినాయక విగ్రహ ఊరేగింపు మంగళవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. అంతకు ముందు మండపం వద్ద గణనాథునికి ప్రత్యేక వూజలు నిర్వహించారు. స్వామి వారి లడ్డూను వేలం వేశారు. వేలం పాటలో ఇదే కాలనీకి చెందిన బీఆర్ఎస్ నేత సూర్యప్రకాశ్ గణపతి లడ్డూను రూ 36,000 లకు దక్కించుకున్నారు. అనంతరం వినాయక విగ్రహాన్ని వురవీధుల్లో ఊరేగింపుగా తీసుకుని వెళ్లి తో కాప్రా చెరువులో నిమజ్జనం గావించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమం లో భవాని అసోసియేషన్ నాయకులు ముత్యం వెంకన్న గౌడ్, సూర్యప్రకాశ్, వేణు, రాంపద్రీప్,కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఈస్ట్ ఆనంద్ బాగ్ లో... రూ 2 లక్షలు పలికిన గణపతి లడ్డూ...** ఈస్ట్ ఆనంద్ బాగ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన మండపం వద్ద మంగళవారం వినాయక లడ్డూను వేలం వేశారు.ఈ వేలం పాటలో లడ్డూను రూ2 లక్షల ఐదు వేలకు కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి మీడియా కన్వీనర్ గుండా నిరంజన్ సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత బీకే శ్రీనివాస్ , ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సాగర తీరం చేరిన డాక్టర్స్ కాలనీ గణేశుడు

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :డాక్టర్స్ కాలనీలోని గణేషు మహారాజ్ సరూనగర్ సాగరములో మంగళవారం నిమజ్జనం జరిగింది. సాగర్ దగ్గర క్రైన్ లో కాలనీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు ,మహిళా మండలి సభ్యులు మమత, సరిత, నిత్య, సునీత, సీత, సంధ్య, రాధికా, రమ, వాణి రేణుక, రజని, లక్ష్మి, శిరీష, నీరజ, పద్మ, నిర్మల తదితరులు స్వామివారినీ సాగర తీరానికి చేర్చారు.



## హైదారాబాద్ విమోచనం కారకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని వురస్కరించుకొని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ అసెంబ్లీ ఎదురుగా ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి వులమాల వేసి నివాళుల ర్పించారు. 76 ఏళ్ల విమోచన దినోత్సవ వేడుకలు జరువుకోవటం గర్వకారణ మని బండారు దత్తాత్రేయ సంతోషం వ్యక్తం చేశారు. భారత్కు 1947 ఆగస్టు15 నాటికే స్వాతంత్ర్యం వచ్చినా.. హైదరాబాద్లో భాగంగా ఉన్న తెలంగాణ, మరాట్వాడ, కర్ణాటక లోని కొన్ని ప్రాంతాలు మాత్రం 1948 సెప్టెంబర్ 17న స్వేచ్ఛా వాయువులు పీల్చాయని పేర్కొన్నారు. హైదరాబాద్ విమోచన ఉద్యమంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్న దత్తాత్రేయ.. విమోచనం కోసం ప్రజలు చేసిన ఉద్యమం చరిత్రాత్మకమన్నారు. నేటి తరానికి విమోచన ఉద్యమంలో ఎదుర్కొన్న బాధాకర పరిస్థితుల గురించి తెలియాల్సిన అవసరం ఉందని.. ఆనాటి నాయకులు చేసిన త్యాగాలను గుర్తు చేసుకోవాల్సిన సమయమిదన్నారు. విమోచనం కోసం పోరాడిన యోధులను స్మరించుకుందామని ప్రజలకు పిలువునిచ్చారు.

## ఘనంగా పూజలు



కేజీఎఫ్ఏ గణేషుడు విజయవంతంగా పూజలు గైకొన్నాడు. అత్యంత భక్తిశ్రద్ధలతో కేజీఎఫ్ఏ భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు.కుమ్మరిబస్తీలో ప్రతియేడు ఈ వేడుకలు ఘనంగా నిర్వహి స్తున్నారు.
**-ముషీరాబాద్, మేజర్‌న్యూస్**



తులసీ, పద్మ మహిళాభక్తబృందం ఎంతో భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రులను నిర్వహించారు. చివరి రోజు మహా గణనాధుణ్ణి నిమజ్జనానికి వైభవంగా తరలించారు-**ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

### తెలంగాణ జనసమితి ఆధ్వర్యంలో తెలంగాణ విలీన దినోత్సవం

ఆల్వాల్, మేజర్ న్యూస్ : సెప్టెంబర్ 17 ను విలీన దినోత్సవం పేరుతొ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా తెలంగాణ ప్రజా సమితి ప్రధాన కార్యదర్శి ఎర్పుల దయాకర్ ఆల్వాల్ లోని జిల్లా పార్టీ కార్యాలయం లో మంగళవారం జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గూర్చి తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి అలుపెరుగని పోరాటం చేసి అమరులైన చాకలి ఐ లమ్మ, కొమురం భీమ్, దొడ్డి కొమురయ్య, బందగీ వంటి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు. వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో జె. వి. రవి కుమార్, లింగోలా, దయాకర్ గౌడ్, అఫ్జల్, ప్రభునాథ్, భాష తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF HON'BLE PRL.SENIOR CIVIL JUDGE : R.R.DIST., AT : L.B. NAGAR S.O.P.No. 20 OF 2024**

**BETWEEN:**

1. Smt. Mukteevi Krishna Priya, D/o. Late Mukteevi Badari Nayarana, Aged: 54 years, Occ: Housewife, R/o. 2-2-4, Snehapuri Colony, Main Road, Opp. Appollo Pharmacy, Nagole, R.R. District -500035. Presently Residing at: 24 Watersplace, Ajax Ontario L1Z 0E5, Canada.
2. Smt. Mukteevi Vijaya Laxmi D/o. Late Mukteevi Badari Narayana, Aged: 51 years, Occ: Housewife, R/o. 2-2-4, Snehapuri Colony, Main Road, Opp. Appollo Pharmacy, Nagole, R.R. District-500035. Presently Residing at: R/o. 8 Lisa St, Unit 2405, Brampton, Ontario L6T 4S6, Canada.
3. Smt. Mukteevi Lakshmi Andal @ Bollapragada Lakshmi Andal D/o. Late Mukteevi Badari Narayana, Aged: 48 years, Occ: Government Servant, R/o. 2-2-4, Snehapuri Colony, Main Road, Opp. Appollo Pharmacy, Nagole, R.R. District-500035. Presently Residing at: 150 Egloff Cr, Folson, CA-95630, USA.
4. Smt. Mukteevi Sudha Rajya Lakshmi D/o. Late Mukteevi Badari Narayana, Aged: 45 years, Occ: Private Employee, R/o. 2-2-4, Snehapuri Colony, Main Road, Opp. Appollo Pharmacy, Nagole, R.R. District-500035 Presently Residing at: 23395, Stoneleigh ct, South Lyon, Michigan-48178, USA.
(Petitioner Nos. 1 to 4 are represented by their GPA holder: Sri. Gottumukkala Sri Krishna Chaitanya S/o. Sri. G. Srinivas, Aged: 32 years, Occ: Private Employee, R/o. 1-8-588/1, Azamabad, behind RTC KalyanaMandapam, Achaiah Nagar, Hyderabad – 500020.
5. Sri. Gottumukkala Srinivas S/o. Sri. G. Seshacharyulu, (Husband of Late Smt. Gottumukkala Sharmila @ Smt. Mukteevi) Aged: 58 years, Occ: Private Employee, R/o. 2-2-4, Snehapuri Colony, Main Road, Opp. Appollo Pharmacy, Nagole, R.R. District – 500035.
6. Sri. Gottumukkala Sri Krishna Chaitanya S/o. Sri. G. Srinivas, (Son of Late Smt. Gottumukkala Sharmila @ Smt. Mukteevi) Aged: 32 years, Occ: Private Employee, R/o. 1-8-588/1, Azamabad, behind RTC Kalyana Mandapam, Achaiah Nagar, Hyderabad – 500020.

**...Petitioners**

**and**

1. State Bank of India, Alkapuri Branch, Rep. by its Branch Manager, D.No. 13-10, Alkapuri, VD Prasad Rao School Building R.R. District, Telangana-500035
2. IDBI Bank Ltd., L.B.Nagar Branch, Rep. by its Branch Manager, Plot No. 15 & 28, Srinivasa Chambers, L.B.Nagar Ring Road, Mansoorabad Circle, R.R. District – 500074.
3. ICICI Bank Ltd., L.B.Nagar Branch, Rep. by its Branch Manager, 3-11-467, Beside Kushal Convention, LB Nagar, Mansoorabad, R.R. District - 500074, Telangana.
4. All concerned. **...Respondents**

To,
All Concerned (R4)
Whereas the above-named petitioners had filed the Succession O.P against the respondents herein to issue Succession Certificate in favour of the petitioners in respect of claim of the various Fixed Deposit Receipts and other instruments of the deceased Mukteevi Badri narayana, who died on 25-01-2024, and the same is posted to 25-09-2024 before the above Court. If any person/s has any objection, he / she shall appear personally or through the counsel duly instructed before the Court on the said date at 10:30 AM with all such objections supported by documents, failing which the above S.O.P. will be heard exparte and determined in accordance with law.
//By the Order of the Hon'ble Court//
**Smt. Gayathri,**
Advocate & Arbitrator,
Flat – 103, 1-10-186, Street No. 7,
Rajeswari Castle Apartments,
Ashoknagar,Hyderabad – 500020.
Ph: 9391327107
Place: R.R. District

## గణేష్ నిమజ్జనోత్సవాల్లో సిఎం రేవంత్‌రెడ్డి









# గణనాథుడికి ఘనంగా వీడ్కోలు













# మేనేజ్‌లో 8వ కాన్వొకేషన్ 2024 వేడుక



హైదరాబాద్, మేజర్ న్యూస్ : నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ మేనేజ్మెంట్ (మేనేజ్) హైదారాబాద్, మంగళవారం, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్మెంట్ (అగ్రి-బిజినెస్ మేనేజ్మెంట్)లో ఉత్తీర్ణులైన 65 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం చేయడానికి 8వ కాన్వొకేషన్ 2024 వేడుకను నిర్వహించింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పతకాలు అందించింది. భారత ప్రభుత్వ వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి భగీరథ్ చౌదరి వాస్తవంగా ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వారి ఉద్యోగాలు భవిష్యత్తు ప్రయత్నాలలో రైతుల సంక్షేమాన్ని ముందంజలో ఉంచాలని హైలైట్ చేశారు. 2047లో ప్రధానమంత్రి వికాసిత్ భారత్ కల సాకారం చేయడంలో కీలక పాత్రధారులుగా అవార్డు గ్రహీత విద్యార్థులను ప్రోత్సహించారు. వ్యవసాయం రైతుల అభివృఎద్ధికి వ్యవసాయ-వ్యాపార రంగంలో టెక్నో-మేనేజర్లను అభివృఎద్ధి చేయడంలో మేనేజ్ పాత్రను ఆయన అభినందిం చారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్



మేనేజ్మెంట్,జాయింట్ సెక్రటరీ, డాక్టర్ యోగితా రాణా వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ 2022-24 బ్యాచ్ పీజీడిఎం (ఏబిఎం) నుండి విద్యార్థులకు పట్టాలను పంపిణీ చేశారు. బంగారు ,వెండి కాంస్య పతకాలను అందజేశారు. ప్రతిభావంతులైన విద్యార్థులు. వ్యవసాయ అభివృఎద్ధికి చేసిన కృఎషికి గాను ఆమె యొక్క అత్యుత్తమ పూర్వ విద్యార్థులను ప్రదానం చేసి సత్కరించింది. పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ మేనేజ్మెంట్ లోని 12 మంది విద్యార్థులకు మేనేజ్ అందించే పోస్ట్-గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ అగ్రి-వేర్హౌసింగ్ మేనేజ్మెంట్, ప్రోగ్రామ్ల నుండి 6 మంది విద్యార్థులకు ఆమె పతకాలను పంపిణీ చేసింది. డాక్టర్ యోగితా రాణా, ఐఎఎస్, ప్రసంగంలో, కార్యక్రమం యొక్క ప్రాథమిక లక్ష్యం వ్యవసాయాన్ని అభివృఎద్ధి చేయడం రైతుల సంక్షేమాన్ని ప్రోత్సహించడంపై దృఎష్టి సారించిన మానవ వనరులను అభివృఎద్ధి చేయడమే అని ఉద్ఘాటించారు.విద్యార్థులు ఉన్నత నైతిక ప్రమాణాలను కొనసాగించాలని, వారి పనిని ప్రేమించాలని, ఉత్సాహంతో దానిని చేరుకోవాలని వారి భవిష్యత్ ప్రయత్నాలలో శ్రేష్ఠత కోసం అభిరుచిని పెంపొందించుకోవాలని ప్రోత్సహించింది. పీజీడీఎం (ఏబీఎం) ప్రిన్సిపల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆనంద్ రెడ్డి కాన్వొకేషన్ కార్యక్రమాలను సమన్వయం చేశారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు,మేనేజర్ అధ్యాపకులు సిబ్బందితో సహా 250 మందికి పైగా కాన్వొకేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు.

## బాలానగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



బాలానగర్ మేజర్ న్యూస్ : రాష్ట్ర సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడంపై నిరసిస్తూ కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృఎష్ణారావు ఆదేశాల మేరకు బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం శోభన సెంటర్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ అవలంభిస్తున్న విధానాలపై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా సీనియర్ నాయకులు మండడి సుధాకర్ రెడ్డి, దేవులపల్లి కృఎష్ణమూర్తి, ఎలిజాల యాదగిరి, మహిళా విభాగం నాయకురాలు సుధా రెడ్డి, అప్సర, మన్నే శ్రీలత, నాయకులు మహమ్మద్ బాబా, ఆదిముల నాగేష్, నర్రా దేవేందర్ రెడ్డి, రంగంపేట శ్రీనివాస్ ముదిరాజ్, ఎం.ఎస్. కుమార్, మహేందర్ రెడ్డి, సింగజోగి రామేశ్వర్, జల్దేవర్ ప్రేమ్ కుమార్, సూర్య ప్రకాష్, రామచంద్ర చారి, వెంకట చారి, డిట్టకవి గౌతమ్, మానేపల్లి రాము తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా హిమాయత్ నగర్‌లో ప్రజా పాలన దినోత్సవం

## జాతీయ జెండాను ఎగరవేసిన కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్ లోని నారాయణగూడ ఫ్లైఓవర్ సమీపంలో కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ సీనియర్ నాయకులు రామన్ గౌడ్, కార్యకర్తల తో కలిసి ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా అధికారికంగా సెప్టెంబర్ 17ను ప్రజా పాలన దినోత్సవం గా జరుపుతుందని అన్నారు. గతంలో పాలకులు మారిన, సెప్టెంబర్ 17ను అధికారికంగా జరుపుకుండా తెలంగాణ ప్రజలను మోసం చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా సెప్టెంబర్ 17ను అధికారికంగా జరుపుకోవడం తెలంగాణ ప్రజలకు గర్వకారణం అన్నారు. పాలకుడు నిజాం నుండి తెలంగాణ ప్రజాస్వామ్య పాలనకు మార్గం ఏర్పడిన రోజుగా చెప్పారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పౌర హక్కులు, ప్రజాస్వామ్యం స్వేచ్ఛగా పరిరవిల్లుతున్నందుకు ఆనందంగా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ప్రజాపాలనను ప్రజామోదంతో సాగిస్తున్నదని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ధర్నా చౌక్ ని పునరుద్ధరించి, ప్రజా పాలనకు నాంది పలికాడని చెప్పారు.



ప్రగతి భవన్ ను ప్రజా భవన్ గా మార్చి తెలంగాణ ప్రజలందరికీ ముఖ్యమంత్రి అందుబాటులోకి తెచ్చాడని వెల్లడించారు. నిర్బంధాలు లేని తెలంగాణలో ప్రతి పౌరుడు స్వేచ్ఛాయుతంగా తమ డిమాండ్లను ప్రభుత్వానికి తెలిపే అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. గడిల పాలనకు దూరంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని నడుపుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, డివిజన్ ప్రజలు, అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

## వినాయకుడికి పూజలు నిర్వహించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్; శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద డివిజన్ లోని పీజేఆర్ ఫంక్షన్ హాల్ వద్ద వెంకటేశ్వర్ నగర్, రోడ్డు నెంబర్ 5 రామకృఎష్ణ నగర్, రోడ్డు నెంబర్ 25 రిక్షా పుల్లర్స్ కాలనీ, సంతోషి మాత టెంపుల్ కమాన్ వెంకటేశ్వర నగర్ దగ్గర, రోడ్డు నెంబర్ 5 వెంకటేశ్వర నగర్ 33 బ్లాక్, సరస్వతి శిశు మందిర్ ఆల్విన్ కాలనీ ఫేస్ వన్, మాధవరం నగర్ కాలనీ ఏ బ్లాక్, మాధవరం నగర్ కాలనీ బి,సి బ్లాక్, నాగదేవత టెంపుల్ చైతన్య నగర్,లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు భక్తులతో కలిసి వినాయకునికి పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని వేలం పాటలో లడ్డు దక్కించుకున్న వారికి స్వామివారి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

## తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలలో కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రివర్యులు మరియు బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి , కేంద్ర హోం సహాయక మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ , రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ ,మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంపపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, నిజాం బానిస సంకెళ్ళ నుండి విముక్తి కోసం..స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం నిజాం, రజాకార్లతో వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన అమరవీరుల త్యాగాన్ని నెమరవేసుకుంటూ నిరంకుశ నిజాం పీడ విరుగుడైన రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి ,బిజెపి సీనియర్ నాయకులు గూడూరు అవినాష్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, ముత్యాల వీరారెడ్డి, యోగిరాజ్ రామవురం శ్రీనివాస్, మరియు పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పూజలు



తేజా, దీపక్, రాకేశ్, హర్ష, ఉదయ్ , సాత్విక్, సతీశ్,ఫణి, ఆరుష్, నాగహర్శిత్‌గున్ను, రమాదేవి బృందం ఏర్పాటుచేసిన గణేషుడుకు 11రోజులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తీన్మార్ చప్పుళ్ళతో బాణసంచా కాలుస్తూ సందడిగా నక్లెస్‌రోడ్డు మినీపాండ్‌లో నిమజ్జనం చేసారు.
-ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## శ్రీగణేష్ నవ రాత్రి ఫెస్టివల్ 2024




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ప్రేమ రామ్మూర్తి, డా. జయప్రద రామ్మూర్తిలచే గ్లోబల్ ఫ్లూట్ ఫౌండేషన్ ఏర్పాటైంది. ప్రస్తుత తరానికి సంప్రదాయ సంగీతాన్ని పరిచయం చేయడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. సదస్సులు, వర్క్‌షాప్‌లు, సంగీత కచేరీలు నిర్వహిస్తూ సంగీతానికి తమవంతు కృషిచేస్తుంది ఈ సంస్థ. 2023లో చెన్నైలోనూ, 2024 లో గురుపూర్ణిమ ఫెస్టివల్‌ను నిర్వహించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖసౌజన్యంఓ శ్రీగణేష నవరాత్రి ఫెస్టివల్‌ను పురస్కరించుకుని రవీంద్రభారతిలో వేణువు(ఫ్లూట్)సంగీత కచేరి నిర్వహించారు. టాప్ గ్రేడ్ ఫ్లూట్ ఆర్టిస్టు డా.జయప్రద రామ్మూర్తి ఈ వేడుకను రవీంద్రభారతిలో నిర్వహించింది. డా.మామిడి హరిక్రిష్ణ తెలంగాణభాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్, వ్యాసభట్టు అనిల్‌కుమార్ (ఐఏఎస్ రిటైర్డ్),సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత ప్రేమ రామ్మూర్తిలు అతిథులుగా హాజరయ్యారు. డా.జయప్రద రామ్మూర్తి ప్రతిభ గొప్పదని వక్తలు కొనియాడారు.

## చేనేత వృత్తికి పునర్జీవం కల్పిస్తా : వల్లకాటి రాజ్ కుమార్ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



మౌలాలి, మేజర్ న్యూస్ : చేనేత వృాఎత్తికి పునర్జీవం కల్పిస్తానని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ అన్నారు. రాష్ట్ర పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా ఆయనను మంగళవారం పద్మశాలీ సంఘం సభ్యులు పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాభినందనలు తెలియచేశారు. వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ లోని తన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య బద్ధంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షునిగా తనను అత్యధిక మెజారిటితో ఎన్నుకున్నందుకు పద్మశాలి కులస్తులందరికి కృాఎతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సంఘ పటిష్టతకు, సంఘాభివృాఎద్ధికి తన శాయశక్తులా కృాఎషి చేస్తానని స్పష్టం చేశారు. చేనేత వృాఎత్తికి పునర్జీవం కల్పిస్తానని తెలియజేశారు. గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అన్ని పద్మశాలి సంఘాలను ఏకతాటిపై తీసుకు వచ్చి నిర్మాణాత్మకంగా మరింత బలోపేతం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ ప్రధాన కార్యదర్శి బొద్దున బావూజీ, సైనిక్ పురి పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇరుకుల్ల శ్రీనివాస్,ఆర్ కె హౌసింగ్ కాలనీ ప్రధాన కార్యదర్శి చిలువేరు సుదర్శనం తదితరులు పాల్గొన్నారు

## సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ లడ్డు 70 వేల దక్కించుకున్న పొడిశెట్టి సతీష్ గౌడ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యమకారుడు రాములు గౌడ్ ఏర్పాటుచేసిన గణనదుని నిమజ్జన కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి కాలనీ వాసులు కుటుంబ సమేతంగా హాజరు అయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి స్వామి వారి లడ్డు వేలం పాటలో పొడిశెట్టి సతీష్ గౌడ్ 70వేల రూపాయలకు దక్కించుకున్నారు. గణేష్ లడ్డూ దక్కించుకున్న పొడిశెట్టి సతీష్ గౌడ్ ను లడ్డు ప్రసాదంతో వినాయకుడి మండపం నుండి వారి గృాఎహానికి డప్పు వాయిద్యాలు నడమ ఊరేగింపు చేశారు. ఈ సందర్బంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ ఆ దేవదేవుడు గణనాథుని లడ్డు ప్రసాదం దక్కించుకోవడం చాలా సంతోషకారంగా వుందని అన్నారు. అలాగే ఆ గణనాథుడి దీవెనలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అందరు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యలతో వుండేలా దీవించమని స్వామి వారిని వెడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో



శ్రీనివాస్, రాజు, నరసింహ, వుట్ట మోహన్, ఆలకుంట రాముడు, రామస్వామి, పి సాయి, యాదగిరిరావు, భాస్కర్, నవీన్,స్వరూప రెడ్డి, లలిత, పార్వతమ్మ మరియు కాలనీవాసులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల వీరోచిత పోరాటంతోనే నిజాం పాలన నుంచి విముక్తి : కార్పొరేటర్ రాజ్యలక్ష్మి



మౌలాలి, మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రజల వీరోచిత పోరాటం వల్లనే నిజాం నియంతృాత్వ పాలన నుంచి విముక్తి లభించిందని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ అన్నారు. మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా వినాయక్ నగర్ లో ఆమె జాతీయ పతాకం ఎగుర వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..మూడేళ్ళ నుంచి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన వేడుక నిర్వహిస్తుందని చెప్పారు. తెలంగాణ ప్రజలు విరోచితంగా పోరాటం చేశారని వారి బలిదానాలు, అనేక త్యాగాల అనంతరం తెలంగాణకు స్వాతంత్ర్యం లభించిందని తెలిపారు. నిజాం రజాకార్ల మెడలు వంచి తెలంగాణ సాధించడంలో సర్ధార్ వల్లబాయ్ పటేల్ పాత్ర గొప్పదని గుర్తు చేశారు. గతంలో బీఆర్ ఎస్ , ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రెం డూ రెండేనని, తెలంగాణ విమోచన దినోత్సవాలను నిర్వహించకుండా రెండు పార్టీలు దిగజారుడు రాజకీయాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయని ఆమె విమర్శించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అధి కారి కంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహిస్తుం దని కార్పొరేటర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ జిల్లా కోశాధికారి పాండురంగం గుప్తా, మంగేష్ కుమార్, వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## సెక్యులర్ పేరుతో మతాలను పెంచి పోషిస్తున్న కాంగ్రెస్, ఇతర పార్టీలు బిజెపి, రాష్ట్ర నేత పాతూరి సుధాకర్ రెడ్డి

హైదరాబాద్/ మేజర్ న్యూస్ : తెలంగాణతోపాటు దేశంలోని మైనారిటి ఓట్లు ధక్కకుండా పోతాయానే భయంతోనే కాంగ్రెస్, కమ్యూనిస్టు, ప్రాంతీయ, టీఆర్ఎస్, లౌకిక సెక్యూలర్ ముసుగులో చలామణి అవుతూ ఇక్కడి హిందువులను మై నార్టీలుగా మార్చేశారని బిజెపి, రాష్ట్ర నాయకులు. పాతూరి సుధాకర్ రెడ్డి విచారం వ్యకం చేసారు .విదేశీ దురాక్రమణ ద్వారా ముస్లిం పాలకులు చేయించిన అరాచకాలను, అత్యాచారాలను, ప్రభుత్వం, విద్యా, పాలనా, రాజకీయ వ్యవస్థ ద్వారా జరిగిన చరిత్ర ను కప్పివుచ్చే ప్రయత్నం ప్రభుత్వాలు చేశాయని, పాతూరి ఆరోపించారు. గత 77 సంవత్సరాలుగా అధికారంలో, నేడు ప్రతి పక్షంలో ఉన్న కాంగ్రెస్, కమ్యూనిస్టు ప్రాంతీయ పార్టీలు. నేడు లౌకికత్వం పై నోరుమూసుకుని ఉన్నారేందుకని ఆయన ప్రశ్నించారు. బిజెపి నరేంద్ర మోడీ, నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం వెయ్యి సంవత్సరాల విదేశీ దురాక్రమణ దేశంలో భారతీయ సంస్కృాఎతిపై అమాయక ప్రజలపై చేసిన అరాచకాలు విధ్వంసాన్ని చరిత్రలో ప్రతి వ్యక్తికి రాజకీయ విద్య, వ్యవస్థ ద్వారా తెలిపే ప్రయత్నం చేస్తూ భవిష్యత్తులో దేశానికి,ద్రోహం జర




గకుండా ప్రజలను జాగృాఎతం చేస్తోందని పాతూరి అన్నారు. కార్యక్రమంలో డివి కిషన్ రావు దోసటి, రామచంద్రరెడ్డి, హరిబాబు రెడ్డి బిజెపి కిసాన్ జిల్లా కార్యదర్శి జాకెట్ ప్రేమ్ దాస్ బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి దగ్గు రాజు మధుసూదన్ రెడ్డి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ సందడి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు విక్కీమాస్టర్ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం డా.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ సంగీత నృత్య అకాడమీల నుండి బాలలు పెద్ద సంఖ్యలో పాల్గొని కూచిపూడి, భరతనాట్యం, జానపద, ఇతర నృత్యాంశాలను ప్రదర్శించి సమ్మోహనం చేసారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## హైదరాబాద్‌లో నాలుగు కొత్త స్టోర్లను ప్రారంభించిన ఔకేరా




సోమాజిగూడ/మేజర్ న్యూస్: ల్యాబ్లో పెరిగిన డైమండ్ జ్యువెలరీలో అగ్రగామి బ్రాండ్ అయిన ఔకేరా, హైదరాబాద్లో నాలుగు కొత్త స్టోర్లను గ్రాండ్గా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. సోమాజిగూడలో 2,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో తన స్టోర్ని విజయవంతంగా ప్రారంభించిన తర్వాత, ఔకేరా ఇప్పుడు బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఇనార్బిట్ మాల్లలో కొత్త లొకేషన్లను ప్రారంభించనుంది. ఔకేరా ల్యాబ్ పెరిగిన వజ్రాలను అందించడం ద్వారా మహిళలకు సాధికారత కల్పించడానికి అంకితం చేయబడింది. సుపీరియర్ కట్, క్లారిటీ, కలర్, కాస్ట్ ఎఫిషియెన్సీపై ఔకేరా దృాఎష్టి సారించింది. ఈ వ్యూహాత్మక విస్తరణ నగరం అంతటా మహిళలకు లగ్జరీ మరియు నైతిక నైపుణ్యాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ఔకేరా యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది. దేశంలోని అతిపెద్ద వజ్రాల ఆభరణాల మార్కెట్లలో ఒకటిగా, హైదరాబాద్లో ఈ స్టోర్ల జోడింపు అధిక–నాణ్యత, ల్యాబ్లో పెరిగిన వజ్రాల కోసం పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి రూపొందించబడిందని ఔకేరా వ్యవస్థాపకుడు ఓలిసా ముఖేద్కర్ అన్నారు

# విశ్వకర్మ జయంతి



ఆల్ ఇండియా శ్రీవిరాట్ విశ్వకర్మ ఉమెన్, యూత్ ఫెడరేషన్ నాయకుడు బిజ్జారం .వీరబ్రహ్మం ఆధ్వర్యంలో ,కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ, తదితర అన్నిపార్టీల నేతలు చిక్కడపల్లి వివేక్‌నగర్‌లో విశ్వకర్మ జయంతి నిర్వహించారు. ఈ సందర్భగా విశ్వకర్మ జెండాను ఎగురవేసారు. స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చామర్తి వాణీశ్వర శాస్త్రి, ఎం.నర్సింగ్‌రావు, గడ్డం రాజేశ్, సత్యనారాయణ, అభిషేక్‌కెనడి, గుర్రం శంకర్, జగదీశ్ బాబు,సాయిరాం, భాస్కర్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్,సిద్ధార్ద్, భాను ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నేత నిరంజన్ పరామర్శ

★ రూ 10 వేల ఆర్థిక సహాయం అందచేత



మౌలాలి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ కార్యకర్త అశోక్, తల్లి యాదమ్మ ఇటీవల కన్నుమూశా రు. ఆమె మరణవార్త తెలుసుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మంగళ వారం కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి మీడియా కన్వీనర్ గుండా నిరంజన్ మృాఎతురాలి కుటుంబీకులను పరామర్శించారు. యాదమ్మ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె మృాఎతి పట్ల తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా నిరంజన్, తన స్వంతంగా 10,000 రూపాయలను యాదమ్మ కుటుంబీ కులకు అందచేశారు. యాదమ్మ అకాల మరణం బాధాకరమన్నారు. కష్టాలలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. మీరు ధైర్యంగా ఉండాలని, కాంగ్రెస్ కార్యకర్త ఆశోక్ కు, గుండా నిరంజన్ భరోసానిచ్చారు

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

## కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్; శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లో గోవింద్ హోటల్ చౌరస్తా శుభోదయం కాలనీ, ఎల్లమ్మ బండ రోడ్డు లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలువు మేరకు తెలంగాణ తల్లి విగ్రహానికి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ఉద్యమకారులు, మహిళా నాయకురాలు, కార్యకర్తల తో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అదినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయం ఎదురుగా ఉన్న స్థలాన్ని పవిత్ర భూమిగా మార్చాలని జూన్ 2023 డిజైన్ కూడా పంపించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ఎన్నికలు రావడం వల్ల పెట్టలేక పోయానారన్నారు. రేవంత్ రెడ్డి సోనియాగాంధీ మెప్పు కోసం రాజీవ్ గాంధీ విగ్రహం సచివాలయం ముందు పెట్టారన్నారు.డిసెంబర్ 9 ప్రకటన అనేది కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆమరణ నిరాహార దీక్ష కూర్చొని ఆరోగ్యం పూర్తిగా క్షీణించిన తర్వాత తప్పని పరిస్థితుల్లో సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ప్రకటించారని అన్నారు. సోనియా గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రకటనతో సుమారు1200 మంది ఆత్మబలిదానాలు చేసుకున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు నాలుకల ధోరణి ప్రదర్శిస్తూ డిసెంబర్ 9 తరువాత ప్రకటన వలన1200 మంది ఉద్యమకారులు చనిపోవడానికి కారణం సోనియా గాంధీ బలిదేవత అని వారే ఆనాడు స్వయంగా అన్నారని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన దేవత అంటున్నారని, రేవంత్ రెడ్డి టిడిపి పార్టీలో శాసనసభ్యులుగా ఉన్నప్పుడు ప్రతి పక్షంలో ఏదైనా మాట్లాడుతామని కానీ కెసిఆర్ తెలంగాణ సాధించడంలో ఆయన శ్రమ ఎంతో ఉందని కొనియాడారు. ఇప్పుడేమో కెసిఆర్ తెలంగాణ రాష్ట్రానికి ఏమి చేయలేదని దుమ్మెత్తి పోయడం ఒక ముఖ్య మంత్రి హోదాలో ఉండి ఇలా మాట్లాడటం సరికాదన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిలా కాకుండా ప్రతిపక్ష నాయకుడిగా ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా చేయకుండా తనకు ఇష్టం వచ్చిన విధంగా చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు గట్టిగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మల సంతోష్, మాచర్ల భద్రయ్య, సతీష్ రావు, ఆంజనేయులు, మధు, పర్వతాల సతీష్, జగదీష్ గౌడ్, శ్రీనివాస్ సాగర్, బాబు, రవీందర్రావు, విద్యాసాగర్, కొండలరావు, ప్రవీణ్, విక్రమ్, యాదయ్య, అరుణ్, ప్రవీణ్ యాదవ్, రంజిత్, సంపత్, మధు, సంతోష్, శ్రీనివాస్, రవి, నవీన్ చానప్ప ,సోమయ్య, సంతోష్ నవీన్, వినయ్, హరీష్, మాధవి రెడ్డి, అనిత తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులకు అందించేందుకు ఉద్యోగులు పాటుపడాలి

## అదనపు కలెక్టర్లు కదిరవన్-వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులకు అందించి జిల్లా అభివృద్ధికి పునరంకితమై ఉద్యోగులు పనిచేయాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ అన్నారు. ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ ప్రత్యేకంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఈ. వెంకటాచారితోకల్సి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు,17కు ఓ ప్రత్యేకత ఉందని,ప్రజాస్వామ్యానికి నిలువెత్తు నిదర్శనంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజా పాలన దినోత్సవం జిల్లాలో అర్బన్,రూరల్ కార్యాలయాల్లో వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అర్హులైన వారి ప్రతి గడకు చేరేలా జిల్లా అధికారులు పునరంకితమై పనిచేయాలని, జిల్లాను అన్ని రంగాల్లో రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించేలా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బి.సి.,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ అధికారులు జి. ఆశన్న,పెరికె యాదయ్య,కోటాజీ,ఇలియాజ్ అహ్మద్,డి.డబ్ల్యు.ఓ. అక్కేశ్వర్‌రావు, ఏసీ్స కార్పొరేషన్ ఈ.డి,సమాచార శాఖ ఏ.డి. అబ్దుల్ కలీం, డి.ఈ.ఈ., అనంతం,ఏ.ఓ. సదానందం,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

## పెరేడ్ గ్రౌండ్ వేడుకలకు బిజెపి శ్రేణులతో కలిసి వెళ్లిన కార్పోరేటర్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃసెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌కెడినగర్ చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈనంతరం పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్పోరేటర్ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, నిజాం బానిస సంకెళ్ల నుండి విముక్తి కోసం స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం, నిజాం రజాకార్లకు వ్యతిరే కంగా పోరాడి అసువులు భాసిన అమర వీరుల త్యాగాన్ని నెమరు వేసుకుంటూ నిరంకుశ నిజాం పీడ విరుగడైన రోజు సెప్టెంబర్ 17 అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు కొంతం నవకిషోర్‌రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ విష్ణువర్ధన్‌రావు, నాయకులు భూపా ల్‌రెడ్డి, రాజిరెడ్డి, శంకరయ్యగౌడ్, రఘురాంనేత, సుధాకర్‌రెడ్డి, శ్రీధర్‌రావు, జైపాల్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, సంగమేశ్వర్, మధుసూదన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మహిళా నాయకులు దేవిక తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరానగర్‌లో ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారత ప్రధాని నరేంద్రమోడీ 74వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఇందిరా నగర్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రవి ప్రసాద్ గౌడ్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నరేంద్రమోడీ ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే పలు సంస్కరణ తీసుకొచ్చి భారతదేశపు పేరును ప్రపంచపటంలో ముందుంచిన ఘన త నరేంద్రమోడీకే దక్కుతుందని రవి ప్రసాద్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్, దత్తు, ఉపేందర్, సత్యనారాయణ, ఉమార్, ప్రకాష్, విశ్వనాథ్, బస్తీవాసులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత్‌నగర్‌లో 4 లక్షల వేయి నూటపదహారు పలికిన గణేష్ లడ్డూ

## వేలం పాటలో లడ్డూ ప్రసాదాన్ని కైవసం చేసుకున్న బూడిద నందారెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం ప్రశాంత్‌నగర్ కాలనీ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణేష్ మండపం వద్ద స్వామి వారి లడ్డూను తెలంగాణ స్టేట్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బూడిద నందా రెడ్డి 4 లక్షల వేయి నూట పదహారు రూపాయల కు వేలం పాటలో కైవసం చేసుకున్నారు. ఈసందర్భంగా బూడిద నందారెడ్డి మాట్లాడుతూ నవ రాత్రులు భక్తులచే విశేష పూజలందుకున్న స్వామి వారి లడ్డూను దక్కించుకోవడం సంతో ష దాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో కాలనీ ప్ర ము ఖులు, యువకులు, పెద్దలు పిల్లలు, మహిళలు పాల్గొని బారీ ఎత్తున ఊరేగి ంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రామా రావు, లగ్గోని శ్రీధ ర్‌గౌడ్, యుగందర్‌రెడ్డి, శేషు, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



మౌలాలి, మేజర్ న్యూస్: విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాధుడి మండపాలను ఆయన దర్శించుకున్నారు. ఆయా మండపాలలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఆయనను ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయక విగ్రహాలు నిమజ్జనోత్సవంలో అందరూ కలిసి మెలిసి సంతోషంగా జరుపు కోవాలని సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీఎన్వీ సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, పిట్టల నాగరాజు, ధరణి కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

# బాలానగర్‌లో ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ మహోత్సవం

## పంచభూతాలు లేని సమయంలో విశ్వకర్మ ఉద్భవించాడు...

## బాలనగర్ మండల విశ్వకర్మ కమిటీ సభ్యులు



బాలానగర్ మేజర్ న్యూస్ : విశ్వకర్మ భగవానుడి ఆశీర్వాదం ఎల్లవేళలా ప్రజలపై ఉండాలని బాలానగర్ మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సేవా సమితి సభ్యులు అన్నారు. మంగళవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీ రోడ్డు సమీపంలోని శిరిడి సాయిబాబా కాలనీలోని జ్ఞాన సాయి మందిరంలో నందోరు మోహన కృాఎష్ణమాచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా బాలానగర్ మండల అధ్యక్షుడు, కమిటీ సభ్యులు కలిసి నాదస్వరం, పతాకావిష్కరణ, పుణ్యా వచనం, గణపతి పూజ, కలశ పూజతో మొదలుకుని విశ్వకర్మ యజ్ఞం పూర్ణాహుతితో ముగిసింది. ఈ పూజ కార్యక్రమంలో మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని ఆ భగవంతుని కృాఎపాకటాక్షాన్ని పొందారు. అనంతరం బాలానగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి, అగ్ని, జలం, వాయువు, ఆకాశం, బ్రహ్మ, రుద్ర, సూర్యుడు, ఇంద్రుడు ఎవరూ లేని సమయంలో విశ్వకర్మ స్వయంభుగా ఉద్భవించాడని అన్నారు. ముక్కోటి దేవతలకు తండ్రి చతుర్భువనాధీశులకు పంచమూర్తులు మనమయ, త్వష్ట, శిల్పి, విశ్వజ్ఞలను కుమారులు ఉన్నారని తెలిపారు. వారి నుండి సానగా సనాతన అంబునన ప్రత్నన సువర్ణనని పంచభూతాలు ఉద్భవించి ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదం, ప్రణవ వేదములను సృాఎష్టించి పంచ ఋషులు పారాయణం చేసి లోక శ్రేయస్సులై ఉద్భవించారని అన్నారు. ఈ యజ్ఞోత్సవాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సేవా సమితి అధ్యక్షులు కాశ రెడ్డప్ప చారి, జల్లిపల్లి శ్రీధర్ చారి, శామీర్పేట గోవిందా చారి, చింతోజు రవికాంత్ చారి, ధర్మవరం హేమ సుందర్ చారి, వడ్ల నగేష్ చారి, వడ్ల రమేష్ చారి, జాలిగామ భరత్ చారి, వడ్ల కాశీ నాథ్ చారి, కాశ సుధాకర్ చారి, చంద్ర చారి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్వర్ణ కార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

## ఉత్సవంలో పాల్గొన్న కొలిశెట్టి సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః విశ్వకర్మ, స్వర్ణకార సంఘం వనస్థలిపురం వారి ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వైదేహినగర్ సాయిబాబా దేవాలయం వెనుక సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ లోని విశ్వకర్మ, స్వర్ణకార సంఘం భవనంలో జరిగిన ఈ మహోత్సవ కార్యక్రమానికి స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమరా నిర్వాహకుల ఆహ్వానం మేరకు హాజరై పూజలు చేశారు. విశ్వ సృష్టి కర్త విశ్వకర్మ భగవానుడి జయంతి రోజున ప్రతి సంవత్సరం విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఈసందర్భంగా నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సంజయ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో విశ్వకర్మ, స్వర్ణకారం సంఘం అధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ముప్పవరం నర్సింహ్మాచారి, ఉపాధ్యక్షులు కన్నెకంటి సాంభమూర్తి, సమాయ కార్యదర్శి మారోజు బ్రహ్మాచారి, కోశాధికారి మిట్టపల్లి సాయికుమార్, మాజీ అద్యక్షులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతీనగర్ కాలనీలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

## 65వేలు పలికిన స్వామి వారి లడ్డూ

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పద్మావతీనగర్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు ఆధ్యాత్మిక, భక్తి కోలాటాలతో ఉత్సామంగా పాల్గొని సందడి చేశారు. అన్న ప్రసాద వితరణ, లడ్డూ వేలం పాట జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అద్యక్షులు సామ రంగారెడ్డి వినాయకుని దర్శించుకొని పూజలు చేవారు. లడ్డూ వేలం పాటలో రమేష్ స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని 65 వేల ఒక రూపాయలకు దక్కించుకున్నారు. అనంతరం వినాయకుడిని శోభయాత్రగా నిమజ్జనానికి తర లించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రసిడెంట్ కంచర్ల విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు తిరుమల శ్రీనివాసులు, కాసుల నరసింహరెడ్డి, సలహాదారులు తేలుకుంట్ల కిషన్, మల్లెల రవి, ప్రధాన కార్యదర్శి బి. భాస్కరాచారి, ట్రెజరర్ వై. పద్మారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులు ఎం. రఘునాద్‌రెడ్డి, టి. మహేష్, ఉప కార్యదర్శులు వై.సత్యనారాయణ, ఎం. జనార్దన్, కార్యనిర్వాహక సభ్యులు టి. శ్రీకాంత్, రవి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి



ఛత్రపతి శివాజీ క్రాంతి సంఘ్ గణనాధుడికి సంజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు

సంజయ్‌కుమార్‌ను సత్కరించిన సంఘ్ అధ్యక్షుడు చింతల రవికుమార్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం రామగిరి క్షేత్రంలోని రామాలయం వద్ద ఛత్రపతి శివాజీ క్రాంతి సంఘ్ అధ్యక్షుడు చింతల రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుడి మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్‌ను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అనంతరం సంజయ్ మాట్లాడుతూ గత 38 సంవత్సరాలుగా ఛత్రపతి శివాజీ క్రాంతి సంఘ్ అధ్యక్షులు చింతల రవికుమార్ నాయకత్వంలో గణేష్ ఉత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయన్నారు. ప్రతి సంవత్సరం వినాయక మండపాన్ని అతి సుందరంగా, ఆకర్షణీయంగా రూపొందించి వనస్థలిపురం కాలనీల వాసులను, భక్తులను ఆకట్టుకునే విధంగా, కాలనీల్లో ఆధ్యాత్మిక శోభను ఇనుమడింప చేసే విధంగా ఉత్సవాలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా ఆయన చింతల రవికుమార్‌తో పాటు సంఘ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఉత్సవాలు మరింత వైభవంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

## స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం నిరంకుశ పాలనలో ఉండేది : మాధవరం కాంతారావు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ ధనలక్ష్మి సెంటర్ వద్ద డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు హాజరై జాతీయ జెండాను ఎగురవేసి విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం నిరంకుశ పాలనలో కొనసాగేదనీ అన్నారు. నాటి కేంద్ర హోంశాఖ మంత్రి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో 1948 సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణాకు విముక్తి కలిగిందన్నారు. విమోచన దినోత్సవాన్ని పలు రకాల పేర్లతో నాడు బీఆర్ఎస్.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు చరిత్రను వక్రీకరిస్తూ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వారిని తెలంగాణ సమాజం క్షమించదని ఈ సందర్భంగా కాంతారావు వ్యాఖ్యానించారు. అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజును పురస్కరించుకుని పార్టీ శ్రేణుల సమక్షంలో కాంతారావు భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి కన్వీనర్ శ్రీకర్ రావు, ప్రితం రెడ్డి. దేశబత్తుల సుధరవి, గోపి, సూరిబాబు, శేఖర్, వెంకటరమణ, ప్రేమ్ కుమార్, శీను తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి కాలనీ స్వామి వారి లడ్డూకు 55116



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ రంగారెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్‌లో గణనాధుడి లడ్డూ ప్రసాదం 55 వేల 116రూపాయలు పలికింది. ఉత్సవాల చివరి రోజు నిర్వహించిన వేలం పాటలో లడ్డూను బి. ప్రేమ్‌రాజ్ కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అద్యక్షులు రంగారెడ్డి, రవీందర్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# గణేష్ మహారాజ్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్:చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 7లో గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్ , లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు, చంపాపేట్ డివిజన్ టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ముడువు రాజిరెడ్డి ,యూత్ నాయకుడు రవి ముదిరాజ్ ,నాయకులు సుంకోజు కృాఎష్ణమాచారి ,రాఘవచారి , ఆనగొంది జంగయ్య కొత్తపేట ప్రభాకర్, ప్రసాద్ , చంపాపేట్ డివిజన్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సుజాత , టిఆర్ఎస్ మహిళా సీనియర్ నాయకురాలు ఊరకొండ రమాదేవి, గోకుల్ సరోజ ,యాదమ్మ ,అమల ముదిరాజ్, ముద్ద గోని రామ్ గౌడ్ ,ఊరకొండ శ్రీనివాస్ , తుమ్మలూరు మాజీ సర్పంచ్ రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది సురేఖ కరుణాకర్ రెడ్డి, ఎమ్మ భాష, గోగు శేఖర్ రెడ్డి ,బత్తుల శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రావు, పల్లెల నరసింహారెడ్డి, విద్యాసాగర్, మహేందర్, శ్రీరామ్ సేన యూత్ కమిటీ నిర్వాహకులు మనోహర్ ,కార్తీక్ ముదిరాజ్ ,రంజిత్ గుప్తా ,దీపక్ ముదిరాజ్ ,హరీష్, శివ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.



## భక్తులచే ఘన పూజలందుకున్న శ్రీనివాస కాలనీ యూత్ అసోసియేషన్ గణనాధుడు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏర్పుల గాలయ్య



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ శ్రీనివాస కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద లంబోదరుడికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏర్పుల గాలయ్య విఘ్నేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులతో నవరాత్రులు విశేష పూజలందుకున్న గణనాదుడు ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని, మంచి సమాజ నిర్మాణం సాగాలని ఆకాంక్షించారు. గణేష్ నవరాత్రులతో ఎల్బీనగర్ నియోజకవర్గం పూర్తిగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందని, వినాయక ఉత్సవ నిర్వాహకులు భక్తి శ్రద్ధలతో, ప్రశాంతంగా ఉత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషదాయకంగా ఉందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పండుగల విశిష్టత మరింత పెరిగిందని ఈ సందర్భంఅ ఏర్పుల గాలయ్య అభిప్రాయం వ్యక్తం చేశారు. కాలనీల వాసుల ఆటపాటలతో ఆనందంగా గ ణనాధుడికి వీడ్కోలు పలికే కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో అంబాల మల్లేష్‌గౌడ్, పట్నాల విశ్వేశ్వర్‌రావు, మల్లెపాక యాదగిరి, బాలాజీ గైక్వాడ్, సంపత్‌గౌడ్, కమలాకర్, యూత్ అసోసియేషన్ సభ్యులు బాలు, పృద్వీరాజ్, సాయి, బబ్బి, చింటూ, ప్రవీణ్, తరుణ్ త దితరులు పాల్గొన్నారు.

## మోడీ జన్మదినం సందర్భంగా డాక్టర్ ఏలూరి ఆధ్వర్యంలో...వృద్ధులకు మెడిసిన్స్ పంపిణీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎస్ఆర్ సి లాబొరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్, బిజెపి నాయకులు డాక్టర్ ఏలూరి కూకట్ పల్లిలోని రాజేశ్వరి వృాఎద్ధుల ఆశ్రమంలో వయో వృాఎద్ధులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ గతంలో ఎన్నడూ లేని విధంగా అద్భుతమైన పురోభివృాఎద్ధి తో ముందుకు వెళుతుందని దీంతో అంతర్జాతీయంగా మన దేశానికి ఎంతో గౌరవం పెరిగిందని అన్నారు. మోడీ సంస్కరణల పలితంగా నేడు దేశంలో జీడీపీ వృాఎద్ధిరేటు పెరిగిందని అన్నారు. అదేవిధంగా పారిశ్రామికంగా ఎంతో అభివృాఎద్ధి సాధించిందని గుర్తు చేశారు. మోడీ పాలన పట్ల యువతి, యువకులు ఆకర్షితులవుతున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ రెడ్డి ,ఐస్ క్రీమ్ అధినేత ఎస్. వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ ఆరోగ్య స్పృహ కలిగిన వినియోగదారుల కోసం కొత్త బియ్యం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: జమ్మూ కేంద్రంగా వ్యవసాయ-ఆహార రంగంలో అభివృాఎద్ధి చెందుతున్న సంస్థ అయిన సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్, పెరుగుతున్న డిమాండ్కు ప్రతిస్పందనగా ఆరోగ్య స్పృాఎహతో కూడిన వినియోగదారుల కోసం కొత్త బియ్యం ఆధారిత సొల్యూషన్లతో ఉత్పత్తి శ్రేణిని విస్తరిస్తుందని ప్రకటించడం ఆనందంగా ఉంది. ఆరోగ్యకరమైన, అనుకూలమైన మరియు విభిన్నమైన ఆహార ఎంపికలు, సర్వేశ్వర్ ఫుడ్ యొక్క బలమైన కొత్త ఉత్పత్తి అభివృాఎద్ధి వ్యూహంలో భాగంగా సర్వేశ్వర్ ఫుడ్ కొత్త ఉత్పత్తుల శ్రేణిని పరిచయం చేస్తోంది, పోషకాహార ప్రయోజనాలు మరియు ప్రామాణికమైన పాక అనుభవాలను అందిస్తూనే దాని ఉత్పత్తి పోర్ట్ఫోలియోను మెరుగుపరచడానికి మరియు విస్తరించడానికి రూపొందించబడింది. కొత్త వరి ఆధారిత ఉత్పత్తి శ్రేణిలో ఇవి ఉన్నాయి:టర్మరిక్ రైస్: పసుపు యొక్క వెచ్చని, మట్టి రుచితో నింపబడిన ఈ బియ్యం విలక్షణమైన రుచి మరియు శక్తివంతమైన రంగును జోడించేటప్పుడు యాంటీ ఇన్ఫ్లమేటరీ ప్రయోజనాలను అందిస్తుంది. స్పైస్ మిక్స్ రైస్: సుగంధ మసాలా దినుసుల యొక్క రుచికరమైన మిశ్రమం, అధిక-నాణ్యత బియ్యంతో కలిపి, సులభంగా తయారు చేయగల, అనుకూలమైన, పరీక్షా మరియు సువాసనగల భోజనాన్ని ఆస్వాదించే వారికి అనువైన బలమైన ఫ్లేవర్ ప్రొఫైల్ను అందిస్తుంది. ఖిచాడీ అన్నం: సాంప్రదాయిక మసాలాలతో కూడిన అన్నం మరియు పప్పుల ఓదార్పు మిశ్రమం, ఇది పోషకమైన మరియు శీఘ్ర భోజనానికి సరైనది. ఈ ఉత్పత్తి ప్రోటీన్లు మరియు కార్బోహైడ్రేట్ల సమతుల్య మిశ్రమంతో సౌలభ్యాన్ని మిళితం చేస్తుంది. వెజిటబుల్ రైస్: బఠానీలు, క్యారెట్లు మరియు బెల్ పెప్పర్లతో సహా శక్తివంతమైన కూరగాయల కలగలుపుతో కలిపిన ప్రీమియం బియ్యం ఫీచర్లు, ఆరోగ్యకరమైన భోజన ఎంపికను సులభంగా సిద్ధం చేస్తాయి. బ్లాక్ రైస్: దాని గొప్ప యాంటీఆక్సిడెంట్ లక్షణాలు మరియు లోతైన రంగుకు ప్రసిద్ధి చెందింది, సేంద్రీయంగా ఉత్పత్తి చేయబడిన బ్లాక్ రైస్ పోషక-దట్టమైన, కొద్దిగా వగరు రుచిని అందిస్తుంది, ఇది వివిధ రకాల వంటకాలకు ఆరోగ్యకరమైన అదనంగా ఉంటుంది. కొత్త ఉత్పత్తి అభివృాఎద్ధికి మా విధానం వ్యూహాత్మకమైనది, భవిష్యత్తు మరియు వినియోగదారు-కేంద్రీకృాఎతమైనది అని సర్వేశ్వర్ ఫుడ్ లిమిటెడ్ ఛైర్మన్ రోహిత్ గుప్తా అన్నారు. ఈ కొత్త ఉత్పత్తులతో, విలువ-ఆధారిత, ఆరోగ్యాన్ని అందించాలనే మా నిబద్ధతను మేము బలోపేతం చేస్తున్నాము.

## లక్ష యాభై ఒక్కవేయి పలికిన సాగర్ కాంప్లెక్స్ ఫేస్-1 గణనాధుడి లడ్డూ

### లడ్డూను దక్కించుకున్న కంబాలపల్లి కుటుంబ సభ్యులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేస్-1 కాలనీ గణనాధుడు విశిష్ట పూజలందుకున్న అనంతరం స్వామివారి లడ్డూను లక్షా యాభై ఒక్క వేల రూపాయలకు కంబాలపల్లి ప్రభాకర్‌రెడ్డి వారి కుమారులు కైవసం చేసుకున్నారు. ఈ కుటుంబం వరుసగా మూడు పర్యా యాలు స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారని ఆ కుటుంబానికి గణనా ధుడు అయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు అందజేయాలని ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు చీమర్ల కృష్ణారెడ్డి, కార్యదర్శి ఆర్. వెంకటరామిరెడ్డి లు ఆకాంక్షించారు.

## శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జోనల్,సర్కిల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## విజయ శ్రీ కాలనీలో 91 వేలు పలికిన లడ్డూ

### లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న కాసర్ల వెంకట కృష్ణారెడ్డి అరుణ దంపతులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని విజయ శ్రీ నగర్ కాలనీలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. చివరి రోజు గణనాదుడి మండపం వద్ద నిర్వహించిన వేలం పాటలో స్వామి వారి లడ్డూను కాలనీ సభ్యులు కాసర్ల వెంకట కృష్ణారెడ్డి - అరుణ దంపతులు కైవసం చేసుకున్నారు. స్వామి వారి కలశంను టెంపుల్ ఛైర్మన్‌ను చీర్క నర్సిరెడ్డి - చంద్రకళ దంపతులు 37,116 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కాసర్ల మాట్లాడుతూ భక్తులచే నవరాత్రులు విశేష పూజలందుకున్న స్వామి వారి లడ్డూను దక్కించుకోవడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జొన్నాడ మోహన్‌రెడ్డి, రాజేష్, జంగారెడ్డి, చంద్రారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, సంతోష్, కిరణ్, సురేందర్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, నర్సింహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



బాలానగర్ మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని కళ్యాణి నగర్ లోగల శ్రీ కట్టమైసమ్మ దేవాలయలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞమహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు, స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ ఉత్సవ కమిటీ సభ్యులు వసంత రావు చారి, నడిమింటి బాలకృాఎష్ణా చారి, జయరాములు చారి, మోనప్ప చారి, బ్రహ్మయ్య చారి, కృాఎష్ణా చారి, ప్రభాకర్ చారి, రామచంద్ర చారి, వెంకట చారితో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, మహమ్మద్ ఖాజా, దేవులపల్లి కృాఎష్ణామూర్తి, నర్రా దేవేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రంగంపేట్ శ్రీనివాస్, ప్రేమ్ కుమార్ మరియు స్థానిక నాయకులు పలువట్ల మనోహర్ రెడ్డి, జల్దేవర్ చంద్రపాల్, దాసరి వెంకటసేన రెడ్డి, ఎంఎస్ తుషార్, జి.నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



బాలానగర్ మేజర్ న్యూస్ రాష్ట్ర సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడంపై నిరసిస్తూ కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు ఆదేశాల మేరకు బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం శోభన సెంటర్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ అవలంభిస్తున్న విధానాలపై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా సీనియర్ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, దేవులపల్లి కృాఎష్ణమూర్తి, ఎలిజాల యాదగిరి, మహిళా విభాగం నాయకురాలు సుధా రెడ్డి, అప్సర, మన్నే శ్రీలత, నాయకులు మహమ్మద్ బాబా, ఆదిముల నాగేష్, నర్రా దేవేందర్ రెడ్డి, రంగంపేట శ్రీనివాస్ ముదిరాజ్, ఎం.ఎస్. కుమార్, మహేందర్ రెడ్డి, సింగజోగి రామేశ్వర్, జల్దేవర్ ప్రేమ్ కుమార్, సూర్య ప్రకాష్, రామచంద్ర చారి, వెంకట చారి, డిట్టకవి గౌతమ్, మానేపల్లి రాము తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విశ్వ కర్మ పథకం ద్వారా కార్మికులకు ఆర్థిక చేయూతను ఇస్తోంది : ఈ. వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్మికుల వృత్తి నైపుణ్యం పెంపొందించడంతోపాటు ఉపాధి కల్పించి,ఆర్థిక చే యూతను అందించడంకోసం పి.ఎం. విశ్వకర్మ యోజన పథకం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఈ. వెంకటాచారి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో జిల్లా బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీవిరాట్ విశ్వ కర్మ జయంతి వేడుకల్లో ఆయన జిల్లా లోకల్ బాడీస్ కదిరవన్ పలని,రెవెన్యూ వెంకటాచారిలు పాల్గొని భగవాన్ విశ్వ కర్మ చిత్రపటానికి ప్రత్యేకంగా పూలమాల వేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా వెంకటాచారి మాట్లాడుతూ భారతదేశ పారిశ్రామిక రంగ అభివృద్ధికి తార్కాణం విశ్వ కర్మఅని,ప్రభుత్వం శ్రీవిరాట్ విశ్వ కర్మ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడి ఇటీవల విరాట్ విశ్వ కర్మ పథకంను దేశ వ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని,అర్హులైన అన్ని కుల వృత్తు,చేతి వృత్తులు చేసుకునే ప్రతి ఒక్కరికి ఈ పథకంద్వారా లబ్ది చేకూరుతుందన్నారు. ఈ పథకంద్వారా కార్మికులకు ఉపాధి కల్పించడంతోపాటు వారి వృత్తి నైపుణ్యాన్ని పెంచింది,ఆర్థిక చేయూతను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి. సంక్షేమ అధికారి జి. ఆశన్న,జిల్లా అధికారులు వయోజన విద్యాశాఖాధికారి జయశంకర్, డి.టి.డబ్ల్యు.ఓ. కోటాజీ,ఈ.డి. ఏస్సీ కార్పొరేషన్ రమేష్,సమాచార శాఖ ఏ.డి. అబ్దుల్ కలీం,ఏ.ఓ. సదానందం,బి.సి. వసతి గృహాల సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ కమిషనరేట్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన సీపీ అవినాష్ మహంతి





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్లో సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సీపీ అవినాష్ మహంతి గౌరవ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ముందుగా సీపీ అవినాష్ మహంతి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం ఆయన అధికారులకు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ ప్రజాపాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జడ్. సీపీ (ట్రాఫిక్) డి. జోయెల్ డేవిస్, సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ కె. నరసింహ, ఎస్ బి డీసీపీ గ్రా సాయిశ్రీ, సి ఎస్ డబ్ల్యు డీసీపీ సృజన కర్ణం, కె . ప్రసాద్, సైబర్ క్రైమ్స్ డీసీపీ శ్రీబాలాదేవి, లా అండ్ ఆర్డర్ డీసీపీ మాదాపూర్ డీసీపీ డా.. జి. వినీత్ కుమార్ ఐపిఎస్., మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి, ఐపిఎస్., బాలాంగనగర్ డిసిపి కె. సురేష్ కుమార్, ఐపిఎస్., శంషాబాద్ డిసిపి బి. రాజేష్, డిసిపి రాజేంద్రనగర్ సిహెచ్. శ్రీనివాస్, ఐపీఎస్., ఏడీసీపీ (అడ్మిన్) రవిచందన్ రెడ్డి, సీఎస్డబ్ల్యు ఏడీసీపీ శ్రీనివాస్ రావు, హెచ్ఆర్ఎస్ ఏడీసీపీ షమీర్ ఇతర ఏడీసీపీలు, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సెక్షన్ సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన శోభయాత్రలో పాల్గొన్న హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వినాయక నిమజ్జనంను పురస్కరించుకుని మంగళవారం జంట నగరంలో వినాయక నిమజ్జనం ఊరేగింపు కార్యక్రమంలో ప్రశాంత వాతావరణంలో జరిగింది. పాత బస్తీలోకూడ ఈ ఊరేగింపులో ఏలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా చార్మినార్‌వద్ద భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేదికవద్ద హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ తదితర ముఖ్య అతిథులు పాల్గొని వినాయక మండపాల నిర్వాహకులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు భరత నాట్య కళాకారులు ఎంతో అద్భుతంగా భరత నాట్యంను ప్రదర్శించి, అందరిని ఎంతో ఆకట్టుకున్నారు.



# భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో సామూహిక గణేష్ నిమజ్జంలో భక్తులకు ప్రసాద వితరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వినాయక సామూహిక శోభయాత్ర నిమజ్జనం కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉస్మాన్‌గంజ్ వద్ద భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేకంగా పులిహోర,మంచినీళ్ళ ప్యాకెట్లు,అల్పాహారంను పెద్ద ఏత్తున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు కె. రాధాకృష్ణ,బాస్ ప్రతినిధులు మాట్లాడుతూ తమ సమితి నిరంతరం సామాజీక సేవలో ఏప్పటికి ముందుంటుందని, కేవలం ధార్మిక కార్యక్రమాలేగాక, సామాజీక సేవ కార్యక్రమాలను చేపట్టి, అందరినుంచి ప్రత్యేక ఆదరణను పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాస్ ప్రతినిధులు,అనాధ చిన్నారులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్' మెట్టు సాయికుమార్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్' మెట్టు సాయికుమార్. మంగళవారం హైదారాబాద్ లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మెట్టు సాయికుమార్ పాల్గొని అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు.

# ఘనంగా విమోచన దినోత్సవ వేడుకలు.. జాతీయ పతాకాన్ని ఎగురవేసిన బీజేపీ మాజీ కార్పొరేటర్ స్వరూప రవిప్రసాద్ గౌడ్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని మారినా సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించకపోవడం దురదృష్టకరమని, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ రోజు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం బీజేపీ చిత్తశుద్ధికి నిదర్శనం అని మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్ కొనియాడారు. విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని వారాసిగూడాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్, దత్తు, అజయ్ కుమార్, సుబ్బారావు, వెంకటేష్, సంపత్, సురేష్, అమరావతి సుధాకర్, గుండా యాదగిరి, బట్టల శ్రీను, తదితర నాయకులు పతాకావిష్కరణలో పాల్గొన్నారు.

# గణేష్ పూజా కార్యక్రమంలో కట్టమైసమ్మ ఆలయ చైర్మన్ గుంటి కృష్ణ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా గణేష్ నవరాత్రులలో భాగంగా శోభాయాత్ర ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న చిలకలగూడా కట్టమైసమ్మ ఆలయ చైర్మన్ గుంటి కృష్ణ.

# తెలంగాణ తల్లిని అవమానించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యలపై బిఆర్ఎస్ శ్రేణుల నిరసన



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్టించాల్సిన చోట కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ల పిలువు మేరకు మంగళవారం మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ తో పాటు తెలంగాణ వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించకపోవడం శోచనీయం

## గున్నాల చంద్రశేఖర్ యాదవ్ బీజేపీ నేత



మౌలాలి, మేజర్ న్యూస్ : నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడిన రోజైన సెప్టెంబర్ 17 న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం శోచనీయమని బీజేపీ మల్కాజిగిరి నియోజకవర్గం సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్ అన్నారు. మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మౌలాలి ఓల్డ్ సఫిల్ గుడా చౌరస్తా వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరై జాతీయ జెండా ఎగుర వేశారు. అనంతరం గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిజాం నిరంకుశ పాలనలో రజాకార్లు గ్రామాలపై పడి ధన, మాన, ప్రాణాలను దోచుకొని హత్యాకాండను కొనసాగించారని తెలిపారు. భారతదేశ నడిబొడ్డున ఇన్ని అరాచకాలను చేస్తున్న వైనాన్ని దృాఎష్టిలో పెట్టుకుని, అప్పటి మంత్రి, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశ సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించారని చెప్పారు. దీంతో సెప్టెంబరు17న నిజాం నవాబు లొంగుబాటును ప్రకటించారన్నారు. ఆనాటి అమర వీరుల పోరాటం, ప్రాణత్యాగం స్ఫూర్తిదాయక మన్నారు. అనంతరం ఆయన, దేశ ప్రధాని నరేంద్ర మోడీ 74 వ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్వీట్స్ పంచారు. తదుపరి డివిజన్ లో ఈ కార్యక్రమాలు ముగించుకుని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ సభకి పెద్ద ఎత్తున కార్యకర్తలతో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి మౌలాలి డివిజన్ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు, ఉపాధ్యక్షు లు మల్లారెడ్డి, ఫణిందర్ రావు, శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శులు శివ గౌడ్, వెంకటేష్ నేత మల్కాజిగిరి అసెంబ్లీ ఓబీసీ కన్వీనర్ కిరణ్, రమణ, జాంగిర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పీవీఎస్ అకాడమీ గణేశుడు...



మణికొండ అల్కాపురి సర్కిల్ పీవీ ఎస్ అకాడమీ అసోసియేషన్ ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రులు ఎంతో ఘనంగా నిర్వహిస్తారు , ఈ సంవత్సరం కూడా నిర్వహించారు , తొమ్మిది రోజులు పూజలు , సాంస్కృాఎతిక కార్యక్రమాలు ఇంకా అన్నదానాలు నిర్వహించమని కమిటీ సభ్యులు చెప్పారు , గణపతి నిమజ్జన కార్యక్రమం కూడా ఎంతో హాట్టహాసంగా నిర్వహించారు అకాడమీ అస్సోసియేషన్ సభ్యులు , ఇందులో భాగంగా లడ్డు వేలం పాటలో లడ్డు ఊహించని విదంగా 4 లక్షల 21 వేలకి పలికింది , లడ్డు ని అల్కాపురి కాలనీ కి చెందిన శ్రీ పంచముఖి వెజిటల్స్ కి చెందిన . సాయిరాం అండ్ బ్రదర్స్ దక్కించుకున్నారు . లడ్డు దక్కడం చాల ఆనందంగా ఉందని . గణపతి ఆశీస్సులు నాకు ఉండడం వల్లనే ఎంత పోటీ ఉన్న లడ్డు నాకు నాకు దక్కిందని సంతోషం వ్యక్తం చేసారు .. పీ వీ ఎస్ కమిటీ సభ్యులు కూడా చాల సంతోషం వ్యక్తం చేసారు , ప్రతిసారి ఇలాగే గణపతి నవరాత్రలు చేస్తామని , ఇంకా మున్ముందు మంచి మంచి కార్యక్రమాలు చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు ..

:ముషీరాబాద్ /రవీంద్రభారతి మేజర్ న్యూస్

# అభ్యుదయ కళారంజని బృందంచే వినాయక నిమజ్జనంలో జానపద అర్కెస్ట్రా భజన గీతాల కార్యక్రమాలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః అభ్యుదయ కళారంజని బృందంచే రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ఆదేశాల మేరకు శ్రద్ధబాద్ ప్రాంత గణేస్ ఉత్సవ సమితి భాగ్యనగర్ శ్రద్ధ బాద్ భాగ్యనగర్ ఆధ్వర్యంలో మంగళవారం గణేష్ శోభయాత్రను పురస్కరించుకుని మొకిరాల ఉద్రాసీన్ ఆధ్వర్యంలో జానపద ఆర్కెస్ట్రా బృందంచే భక్తి గీతాలు,భజన గీతాలు,జానపద పాటలు,తదితర సాంస్కృతిక కార్యక్రమాలను ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించి, అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయ సహయ మంత్రి బండి సంజయ్ పాల్గొని అభ్యుదయ కళా రంజని కళాకారులను ప్రత్యేకంగా అభినందించారు. అభ్యుదయ కళారంజని కళాకారులైన మొకిరాల ఉద్రాసీన్ బృందం సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. అభ్యుదయ కళా రంజని కళాకారులైన అన్నే మల్ల అనిల్‌కుమార్,జవాజి ప్రవీణ్, రాము, సుస్మిత,సైదా,నాగమణి,గిరి గిరే,రాజు,రఘు,హమీద్ కళాకారులుకల్సి తమ పాటలద్వారా భక్తులను ఎంతో ఆకట్టుకునేలా పాటలుపాడి,వారిని ఎంతో ఆనందంలో ముంచేత్తారు. ప్రాంత ఉత్సవ సమితి చైర్మన్ డి. గౌరి శంకర్‌గౌడ్ ,గౌరవ అధ్యక్షులు కామెంట్ జగన్నాథం,కార్యదర్శులు బర్ల శ్రవన్‌కుమార్,గట్ల సుదర్శన్,వైస్ చైర్మన్ రాచూరి మల్లేశం,ప్రధాన కార్యదర్శి గుర్రం జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొని కళాకారులను ప్రత్యేకంగా అభినందించారు.

# తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఎగురవేసిన డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ దినోత్సవం సందర్భంగా మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, కమిషనర్ డి.సౌజన్ ప్రజాప్రతినిధులతో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రాఘువేంద్ర రావు, రాజేశ్వరి వెంగయ్య చౌదరి, గాజుల సుజాత, ఆవుల పావని జగన్ యాదవ్, వెంకటరామయ్య, శ్రీరాములు, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, సీనియర్ నాయకులు, ఎన్ఎంసి ఆయా విభాగం అధికారులు, సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పురానాపూల్ చౌరస్తావద్ద వినాయక మండపాల నిర్వాహకులను సత్కరించిన సంఘ సేవకుడు రాజేందర్‌కుమార్ జైస్వాల్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః వినాయక నిమజ్జనంను పురస్కరించుకుని ప్రతి ఏటా పురానాపూల్ చౌరస్తావద్ద స్వర్గీయ కుందన్‌లాల్ జైస్వాల్ సిర్‌మోరియా ఆధ్వర్యంలో వినాయక మండపాలకు స్వాగత వేదికను ఏర్పాటు చేస్తుంటారు. ఈసారికూడ మంగళవారం మధ్యాహ్నం సంఘ సేవకులు రాజేందర్‌కుమార్ జైస్వాల్ ఆధ్వర్యంలో పలు వినాయక మండపాల నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా ఘన స్వాగతం పలికి,ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పురానాపూల్ బైపాస్ రోడ్డులోగల శ్రీ పంచాయతి ఆఖాడా బడా ఉదాసిన్ మహంత్ యోగి ప్రశాంత్‌దాస్‌జీ మహరాజ్ ,ప్రముఖ సంఘ సేవకులు ఠాకూర్ సురేందర్ సింగ్,నరేందర్ ప్రసాద్ జైస్వాల్, జితేందర్ ప్రసాద్ జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# 61 వేలు లడ్డును కైవసం చేసుకున్న పన్నాడీ రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, గణనాథుడు ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని కేపిహెచ్బి కాలనీ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పన్నాడీ రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం రోడ్ నెంబర్ 1 కెపిహెచ్బి నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో నిర్వహించిన గణపతి లడ్డువేలం పాటలో 61 వేలు లడ్డును మంగళవారం నిమజ్జనం సందర్భంగా పన్నాడీ రమేష్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పన్నాడీ రమేష్ మాట్లాడుతూ 11 రోజులు ప్రత్యేక పూజలు అందుకున్న వినాయకుడు లడ్డును దైవసం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. వారి కుటుంబాలకు ఆ గణనాథుని ఆశీర్వాదం ఎల్లవేళలా ఉంటాయని, వినాయకుడు కృాఎపతో అష్ట ఐశ్వర్యాలతో , సుఖ సంతోషాలతో కలగాలని కమిటీ తరవున కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, నాయకులు బస్తీవాసులు పాల్గొన్నారు.

# గణనాధుని నిమజ్జన వేడుకలు సామరస్యంగా సాగాలి : కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : గత 11 రోజులుగా పూజలు అందుకున్న గణనాథుడుని గంగమ్మ ఒడికి చేర్చేందుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా సామరస్యంగా సాగనంపాలని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ సూచించారు. మంగళవారం గణపతి నవరాత్రుల ఉత్సవాల భాగంగా కుత్బుల్లపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ దుండిగల్ తాండ2లో ఎల్లమ్మ నగర్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన మహా గణపతినీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా మండపంలో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి 27వ వార్డు ప్రెసిడెంట్ కోర్ర అమర్ సింగ్ నాయక్, నాయకులు శంకర్ నాయక్, ప్రేమ్ సింగ్, హనుమంతు నాయక్, నాయక్, శాంతి, మురళీ, యువ నాయకులు ప్రవీణ్ నాయక్, కుమార్ నాయక్, సోను, అరుణ్, రోహిత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ లంబోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేలంలో లడ్డూ దక్కించుకున్న స్థానిక నివాసితులు కోట శారదాకుమారి



కూకట్ పల్లి మేజర్ న్యూస్; శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ పరిధిలోని బాగ్యనగర్ కాలినీ భాగ్యనగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక పూజ నిర్వహించినారు. గత 30 సంవత్సరాల నుంచి వినాయక ఉత్సవాలు జరువుకుంటున్నారు. ఈ సంవత్సరం గణేస్ లడ్డు వేలం పాటలో బాగ్య నగర్ కాలనీ వాసులు కోట శారదకుమారి వేలం 35 వేలకు లడ్డును కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సి ఎస్ దాసు, సెక్రెటరి రామలింగేశ్వర రావు, ఉపాధ్యక్షులు సైదేశ్వర్ రావు, చంద్రమౌళి . శ్రీనివాస్ గౌడ్, నాగిరెడ్డి, ఆంజనేయులు, తులసిలత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# నిజాం నిరంకుశ పాలన నుంచి ప్రజలకు విముక్తి : శ్రీశైలం గౌడ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాం నిరంకుశ పాలన నుంచి ప్రజలకు విముక్తి లభించినందున విమోచనా దినోత్సవమని జరుపుకుంటున్నాని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానం భారతదేశ అంతర్భాగంలో విలీనమైన రోజును, ముఖ్యమంత్రి ప్రజా కోణాన్ని జోడించి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించడం శుభ పరిణామం అని అన్నారు.

**★ఎమ్మెల్యే వివేకానందపై విరుచుకుపడ్డ కూన శ్రీశైలం గౌడ్...** అదేవిధంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానందపై మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ విరుచుకుపడ్డారు. టిడిపిలో గెలిచి బీఆర్ఎస్ పార్టీలోకి పిరాయించిన వివేకానంద్ కు కాంగ్రెస్ నాయకులపై మాట్లాడే అర్హత లేదని అన్నారు. ఎన్నికల ముందు వివేకానంద తనపై దాడికి వచ్చాడని, తనకు సంస్కారం ఉండి అతనిపై తిరిగి దాడి చేయలేదని అన్నారు. రాష్ట్రంలో భద్రత గురించి వివేకానంద మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. వివేకానంద తన భాష మార్చుకోకపోతే కుత్బుల్లాపూర్ లో తిరగనియ్యం అని ఫైర్ అయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, కౌన్సిలర్లు రాము గౌడ్, బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు లక్ష్మా రెడ్డి, బొబ్బ రంగారావు, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు జహంగీర్ భాయ్, దమ్మని శ్రవణ్ కుమార్, బుచ్చిరెడ్డి, కూన రాఘువేంద్ర గౌడ్, జిమ్మీ దేవేందర్, మోతే శ్రీనివాస్ యాదవ్, రమేష్ మంజులకర్, కృాఎష్ణ యాదవ్, చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, శివకుమార్, బేక్ శ్రీనివాస్, మల్లేష్, రషీద్, రషీద్ బేగ్, బాలప్ప, సుశాంత్ గౌడ్, మధు, ఇందిరా, డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణనాథుడికి భక్తిప్రపత్తులతో వీడ్కోలు : కె.యం.ప్రతాప్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఏకదంతుడి సంపూర్ణమైన అనుగ్రహం లభించి ఏడాదంతా సకల శుభాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలంటే గణపతి నిమజ్జనోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని కె.యం.ప్రతాప్ పేర్కొన్నారు. మంగళవారం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని సిపిఆర్ కాలనీలో దత్త సాయి రెసిడెన్సి వారు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద, వారి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ విచ్చేసి, శ్రీ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దత్త సాయి రెసిడెన్సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏ.ఎన్. మూర్తి, పరమేశ్వర్, ప్రభాకర్, సూర్యనారాయణ, శివ, రాజేష్, విల్సన్, మురళి, కోటేశ్వరరావు, నాయుడు, రంజిత్, వినదా, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## యుగాలు మారిన విభిన్న నిర్మాణ శైలిలు అంటేనే గుర్తువచ్చే దైవం విశ్వకర్మ : ఎమ్మెల్యే వివేకానంద





నిజాంపేట్ మేజర్ న్యూస్ : యుగాలు మారిన విభిన్న నిర్మాణ శైలిలు అంటేనే గుర్తువచ్చే దైవం విశ్వకర్మ అని అన్నారు. మంగళవారం విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జగద్గిరిగుట్ట డివిజన్, సూరారం డివిజన్, చింతల్ డివిజన్ లలో నిర్వహించిన విశ్వకర్మ యజ్ఞం కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ విభిన్న నిర్మాణ శైలులకు అధ్యుడు విశ్వకర్మ అని అన్నారు.

**★జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో...** 126 – జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వకర్మ యజ్ఞ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఆలయ కమిటీ చైర్మన్ హన్మంత్ చారి, అధ్యక్షులు శ్రీనివాస్ చారి, జనరల్ సెక్రెటరీ మనోహర్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు చారి, ఉపాధ్యక్షులు తిరుపతి, శ్రీశైలం, శివరాములు, నాయకులు బ్రహ్మానంద చారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు త్రెడ్ ఆర్ట్ తో రూపొందించిన ఎమ్మెల్యేకి బహుకరించిన ఫోటో ఫ్రేమ్ అందరినీ ఆకట్టుకుంది.

**సూరారం డివిజన్ పరిధిలో....** 129 – సూరారం డివిజన్ పరిధిలోని శివాలయ నగర్ లో నిర్వహించిన విశ్వకర్మ యజ్ఞానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ముఖ్య అతిథిగా హాజరై విశ్వకర్మ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, టిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, ఏవిఎస్ చారి, కేశవా చారి, వేణు, శ్రీనివాస్ చారి, నాయకులు దొడ్ల శ్రీనివాస్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

**సాయి కాలనీలో...** 128 – చింతల్ డివిజన్ సాయి కాలనీలో నిర్వహించిన విశ్వకర్మ యజ్ఞం కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, విశ్వకర్మ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోజు బిక్షపతి చారి, జిల్లా అధ్యక్షులు భాషంపల్లి రమేష్ చారిలు ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ కుల బాంధవులు కిషోర్ చారి, వెంకటేష్ చారి, కర్ణాకర్ చారి, ఉపేంద్ర చారి, రవీంద్ర చారి, బ్రహ్మచారి, బాలబ్రహ్మచారి, రాజు చారి, దేవేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా విశ్వకర్మ జయంతి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : విశ్వకర్మ జయంతి సందర్భంగా మంగళవారం పూజా కార్యక్రమం హోమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 19వార్డ్ బిఆర్ఎస్ బి.బుచ్చి రెడ్డి, 18వార్డ్ బీజేపీ నాయకులు పి. కృాఎష్ణారెడ్డి జి. మల్లారెడ్డి. విగ్నేశ్వర్ చారి, విశ్వకర్మ కమిటీ ప్రెసిడెంట్ పి.వంశీకృాఎష్ణ , వైస్ ప్రెసిడెంట్ సంగమేష్ చారి, జనరల్ సెక్రటరీ ఎం. ఆంజినేయులు చారి , జాయింట్ సెక్రెటరీ జి.సత్య చారి, క్యాషియర్, జె. శ్రీనివాస్ చారి, బి. జి బుచ్చి బాబు వి .శీనుచారి, వి. బాలకృాఎష్ణ చారి. ఆర్ బాలకృాఎష్ణచారి, ఏ. వీరబ్రహ్మం శివ చారి, మణికంఠ చారీ కాలనీ వాసులు 19 నాయకులు సోమరాజు, జె. శివ పంతులు, పి.భూమన్న కాలనీవాసులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యువత కేరింతలతో ఉల్లాసంగా నిమజ్జనోత్సవాలు



నిజాంపేట మేజర్ న్యూస్ : వినాయక చవతి నుంచి తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న గణనాథులను యువత కేరింతలతో ఉల్లాసంగా నిమజ్జనోత్సవాలు నిర్వహించారు. మంగళవారం గణనాథుడు వేడుకలలో భాగంగా విశ్వకర్మ కమిటీ సభ్యులు, నిజాంపేట సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాసరెడ్డి ఇంటివద్ద ఏర్పాటు చేసిన గణనాథుడి నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రత్యేక డప్పులతో సినిమా లైటింగ్ సెట్టింగులతో తీన్మార్ చప్పుల్ల మధ్య నిమజ్జన శోభాయాత్రను కొలన్ శ్రీనివాసరెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా జరిగిన లడ్డూ వేలం పాటలో స్వామివారి ప్రసాదాన్ని పోటీపడి రూ.3,60,000 కె.ఫణి రెడ్డి కైవసం చేసుకున్నారు. ఈ శోభాయాత్రకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధి, ఎన్.ఎం.సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గాంధీ, కొలన్ శ్రీనివాసరెడ్డి, కొలన్ రాజశేఖరరెడ్డిలను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మన హిందూ సంప్రదాయాలను ఈ కంప్యూటర్ యుగంలో యాంత్రిక జీవితంలో నేటితరం యువత మరచిపోకుండా ఇలాంటి పండగలు అందరితో కలిసి చేసుకోవటం మంచి పరిణామమని అన్నారు. రాబోయే తరాలకు ఆదర్శం అని విశ్వకర్మ కమిటీ సభ్యులను మరొకసారి కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారీగా భక్తులు, నిజాంపేట్ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రగతి నగర్ ఏనుగుల బొమ్మల చౌరస్తాలో మంగళవారం నరేంద్ర చౌదరి జాతీయ పతాకాన్ని ఎగురవేసి, తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 ని విమోచన దినోత్సవంగా జరపాల్సిందేనని అన్నారు. తెరాస ప్రభుత్వం మాదిరిగానే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎంఐఎం పార్టీకి బయపడి తెలంగాణ విమోచన దినం పేరుతో అధికారికంగా జరుపకుండా ప్రజా పాలనా అని కొత్త కొత్త పేర్లతో జరపటం అనేది సిగ్గు చేటన్నారు. ప్రధాన కార్యదర్శి సంతోష్ గౌడ్ మాట్లాడుతూ ఆనాటి రజాకార్ల అరాచకాలకు, అమానవీయ చర్యలకు వ్యతిరేకంగా, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ ప్రజల తెగువ గొప్పదని కొనియాడారు. బీజేపీ తెలంగాణాలో అధికారంలోకి రాగానే సెప్టెంబర్ 17 ని ఖచ్చితంగా విమోచన దినంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం నేతలు పరేడ్ గ్రౌండ్స్ లో కేంద్ర ప్రభుత్వం అద్వర్యం లో జరిగిన విమోచనదినోత్సవం కార్యక్రమానికి బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ ప్రధాన కార్యదర్శి అశోక్, ఎస్సి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు, నిజాంపేట్ అధ్యక్షులు బిక్షపతి యాదవ్, ప్రగతి నగర్ ఉపాధ్యక్షులు మదన్ గౌడ్, సత్యనారాయణ, కార్యదర్శి నల్లమోతు నరేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ కిషోర్, బీజేవైఎం అర్జున్, మహిళా మోర్చా నవ్య, సీత శ్రీనివాస్ గుప్తా, శ్రీధర్ రెడ్డి, రాహుల్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక శోభాయాత్ర నిమజ్జనంను పర్యవేక్షించిన నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్

ప్రశాంతంగా వినాయక సామూహిక శోభాయాత్ర నిమజ్జనం ఊరేగింపు.....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: హైదరాబాద్ నగరంలో వినాయక శోభయాత్ర నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుగుతుందని,గత ఏడాదితో పోలిస్తే,ఈసారి సౌత్ వెస్ట్,సౌత్ ఈస్ట్ డివిజన్లలో ప్రతిష్టించిన వినాయక మండపాలను త్వరగా నిమజ్జనానికి బయలు దేరేందుకు తమ పోలీసులు పూర్తి దృష్టిని కేంద్రీకరించారని హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. మంగళవారం ఆయన బంజారాహిల్స్ రోడ్డు నెం.12లోగల నగర పోలీస్ కమీషనరేట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వినాయక సామూహిక శోభయాత్ర నిమజ్జనం ఊరేగింపుకు సంబంధించిన సి.సి. కెమెరా ఫుటేజీలను నగర పోలీసు ఉన్నతాధికారులతోకల్సి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ గత ఏడాదిలాగా ఆలస్యం కాకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నామని,మండప నిర్వాహకులతో మాట్లాడి త్వరగా వినాయక విగ్రహాలను నిమజ్జనంకు తరలించేందుకు తమ పోలీసులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం జరిగిందన్నారు. బాలాపూర్ వినాయకుడుకూడా త్వరగా నిమజ్జనం అయ్యేలా తగిన శ్రద్ధను తీసుకున్నట్లు,సామూహిక శోభయాత్రలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా దారిమళ్ళింపును చేపట్టడం జరిగిందన్నారు. షిఫ్ట్‌వారిగా 25వేల మంది పోలీసులు శోభయాత్రలో తమ పోలీసులు బందోబస్తును నిర్వహిస్తున్నారని,నిమజ్జనంలో పోలీసులు అలసిపోకుండా, షిఫ్ట్ పద్ధతిలో వారు డ్యూటీ చేస్తున్నారన్నారు. నగరంలో సుమారు లక్ష మేరకు వినాయక విగ్రహాలు ఉన్నట్లు అంచనా వేసినట్లు,ఇంకా 20నుంచి 30వేలవరకు విగ్రహాలు పెండింగ్‌లో ఉన్నట్లు ఆయన చెప్పారు. గత ఏడాది లాగా కాకుండా ఈ ఏడాది త్వరగానే వినాయకులను నిమజ్జనం అయ్యేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని,నిమజ్జనంకోసం వచ్చే ప్రజలు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌లో రావాలని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ కోరారు.

## టీఎన్‌జీఓ కేంద్ర సంఘం కార్యాలయం వద్ద ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: 1948,సెప్టెంబరు,17న రాచరిక పాలననుంచి విముక్తి పొంది,ప్రజాస్వామ్య పాలన దశకు పరివర్తన చెందిన రోజుగా, సువిశాల భారతావనిలో తెలంగాణ అంతర్భాగమైన రోజుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం నాంపల్లిలోగల టి.ఎన్.జి.యూనియన్ కేంద్ర సంఘం కార్యాలయం ప్రాంగణంవద్ద ప్రజా పాలన దినోత్స వేడుకలను కేంద్ర సంఘం ఆధ్వర్యంలో సంఘం ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేనీ(ముజీబ్) పాల్గొని జాతీయ జెండాను ఏగురవేసి,గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలోనేకాదు తెలంగాణ రాష్ట్ర సుపరిపాలనలోను టి.ఎన్.జి.ఓస్.యూనిస్ ముందంజలో ఉండి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో తమవంతు కర్తవ్యంగా నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం నేతలు శ్రీనివాస్‌గౌడ్, కొండల్‌రెడ్డి,శైలజ,శంకర్,నగర అధ్యక్షులు కె.శ్రీకాంత్,పి.హరికృష్ణ,వరలక్ష్మి,దాస్,రాజు,అవినాష్,జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్,బాల్‌రాజ్,కురాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లిని అవమానించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది : ఎర్రవల్లి సతీష్ రావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ తల్లిని అవమానించే విధంగా సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం టిఆర్ఎస్ పార్టీతో పాటు తెలంగాణ వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రవల్లి సతీష్ రావు అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ లో గోవింద్ హోటల్ చౌరస్తా శుభోదయం కాలనీ ఎల్లమ్మ బండ రోడ్డు లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు గారి పిలుపుమేరకు తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉద్యమకారులు, మహిళా నాయకురాలు, కార్యకర్తల తో కలిసి ఎర్రబెల్లి సతీష్ రావు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాల కోసం యువత ఎదురుచూస్తున్నారని.. రెండు లక్షల ఉద్యోగాలు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. రైతు భరోసా, పింఛన్ ఎప్పుడిస్తారన్నారు. రూ.2500 ఎప్పుడిస్తారని ఆడబిడ్డలు ఎదురుచూస్తున్నారని చెప్పారు. హైదరాబాద్లో శాంతి భద్రతలు దెబ్బతిన్నారని విమర్శించారు.



# గీతమ్ అత్యాధునిక టెక్నాలజీ ఎక్స్‌పో

## రేషన్, ప్రొడక్ట్ ఇంజనీరింగ్ లాబొరేటరీ'ని ప్రారంభించిన, టీ-వర్క్స్ సీఈవో




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వంలోని టీ-వర్క్స ముఖ్య కార్యనిర్వహణా ధికారి జోగిందర్ తనికెళ్ల మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో అత్యాధునిక 'టెక్నాలజీ ఎ క్స్ప్లో రేషన్ అండ్ ప్రొడక్ట్ ఇంజనీరింగ్ లాబొరేటరీ' (టీఈపీ)ని ప్రారంభించారు. గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, డీన్-కోర్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ రామశాస్త్రి వేదాల, ఎంఎస్ఎంఈ నోడల్ అధికారి అరవింద్ బాబుల సమక్షంలో దీనిని నిర్వహించారు. వాస్తవ ప్రపంచ సమస్యలతో పాటు సరికొత్త సాంకేతికతలతో దేశంలోని యువతను సన్నద్ధం చేయాల్సిన అవసరాన్ని జోగిందర్ నొక్కి చెప్పారు. పరిశ్రమ ఆధారిత పాఠ్యాంశాలతో పాటు గణనీయమైన అనుభవం, ఇంటర్న్షితో పరిశ్రమకు సిద్ధంగా ఉన్న సాంకేతిక విద్యార్థులను తయారు చేయడం గీతం వంటి విశ్వవిద్యాలయాల ప్రాముఖ్యత అని చెప్పారు. సుమారు రెండు కోట్ల రూపాయల బడ్జెట్ తో ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్టు ప్రొఫెసర్ శాస్త్రి తెలిపారు. విద్యార్థులకు ప్రయోగాత్మక అభ్యాస అనుభవాన్ని అందించడానికి, వారి వినూత్న, సృజనాత్మక నైపుణ్యాలను ప్రదర్శించడానికి, వారి ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసాన్ని మెరుగుపరచడానికి దీనిని రూపొందించినట్టు ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏదైనా విద్యాసంస్థ/విశ్వవిద్యాలయంలో ఇటువంటి ల్యాబ్ ను నెలకొల్పిన దాఖలాలు లేవని, ఇదే మొదటిదని ఆయన అన్నారు. టీఈ ల్యాబొరేటరీ ద్వారా గీతం తొలి ఏడాది బీటెక్ విద్యార్థులందరూ వివిధ యంత్రాలు, పవర్ టూల్స్, మెకానిజమ్స్, కంట్రోల్ యూనిట్లు,ప్రాథమిక ఎలక్ట్రానిక్స్, మైక్రోకంట్రోలర్లు, సెన్సార్లు, మోటార్లు, పంపులు మొదలైన వాటిని వినియోగించడంలో తర్ఫీదు పొందుతారన్నారు. ఈ ప్రయోగశాలలో రూటింగ్ సీఎన్సీ మెషిన్, డెస్కాప్ లేత్ కమ్ మిల్లింగ్ కమ్ డ్రిల్లింగ్ మెషిన్, వుడ్ టర్నింగ్ లేత్, ఎంఐజీ వెల్డింగ్ మెషిన్, ఈడీఎం వెర్జ్ కట్ మెషిన్, లేజర్ కట్టింగ్ మెషిన్, త్రీడీ స్కానర్, వివిధ రకాలైన పీసీబీ ప్రోటో ప్రింటర్లు వంటివెన్నో అత్యాధునిక పరికరాలు ఉన్నాయని డాక్టర్ శాస్త్రి పేర్కొన్నారు. ఒక ప్రాజెక్టులో భాగమైన ఆలోచన, నమూనా, పరీక్ష, ధ్రువీకరణ నుంచి ప్రాజెక్టును పూర్తిచేసి, దానిని ప్రదర్శించేలా విద్యార్థులకు మార్గనిర్దేశం ఉంటుందని తెలిపారు. పవర్ టూల్స్తో పాటు మెకానికల్ కార్యకలాపాలను నిర్వహించడం, ఐవోటీ భావనలను అర్థం చేసుకోవడం, అన్వయించడం, వాస్తవ ప్రపంచ సమస్యలకు బహుళ-క్రమశిక్షణా ఇంజనీరింగ్ నైపుణ్యాలను వర్తింజేయడం, ఆవిష్కరణ, వ్యవస్థాపకతను పెంపొందించడం వంటివి ఈ ల్యాబ్ నుంచి విద్యార్థులు నేర్చుకుంటారని ప్రొఫెసర్ రామశాస్త్రి వివరించారు. ఈ ల్యాబొరేటరీని ప్రారంభించడం వల్ల విద్యార్థుల అభ్యాస అనుభవాన్ని పెంపొందించడంతో పాటు భౌతిక ప్రాజెక్టులను వారు స్వయంగా చేపట్టి, అభివృద్ధి చేయడానికి, ఇంజనీరింగ్, టెక్నాలజీలో భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లకు వారిని సిద్ధం చేసే నైపుణ్యాలను అందించాలని భావిస్తున్నారు.

## పూర్ణాహుతితో ముగిసిన మరకత శ్రీ లక్ష్మి గణపతి నవ రాత్ర్యుత్సవాలు


ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్,135డివిజన్ కానాజీ గూడా లోని మరకత శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో మంగళవారం పూర్ణాహుతి తో మరకత శ్రీ లక్ష్మీ గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగిసాయని ఆలయ వ్యవస్థాపకులు మొట్కూరి సత్యనారాయణ శాస్త్రి తెలిపారు.వరసిద్ధి నాయకుడు 11 రోజులు 11 అవతారాల రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు చివరి రోజు మరకత శ్రీ లక్ష్మీ గణపతి అవతారంలో భక్తులకు దర్శన ఇచ్చిన స్వామివారు. వేకువ జామున నుండే స్వామివారికి సుప్రభాత సేవలు, లక్ష్మీ గణపతి చండీ హోమాలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాహకులు సత్యనారాయణ శాస్త్రి. అనివార్య కారణాలవల్ల భక్తుల కోరిక మేరకు లడ్డు వేలం పాట నిర్వహించలేకపోయామని వచ్చే సంవత్సరం నుండి తప్పనిసరిగా వేలంపాట నిర్వహిస్తారని ,ఆయన తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఆరన్ జ్యోతి, గీత ప్రియా వెంకట్రావు ,సిద్ధు, శ్రీయ అనేక భక్తులు పాల్గొన్నారు.

## ఆల్వాల్ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం.

ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ 134, ఆల్వాల్ డివిజన్ లో ఐ. జి. విగ్రహ కూడలిలో ఆల్వాల్ బి. జె. పి. మేడ్చల్ జిల్లా కార్యదర్శి,తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో భాగంగా నాయకులతో కలసి జాతీయ జెండాను ఎగురావేశారు.ఐ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నిజాం సేనాలు రాజాకార్ల దౌర్జన్యాలను సహించలేక చాకలి, ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, కొమురం భీమ్, షేక్ బందగీ లాంటి తెలంగాణానాను నిజాం కబంధ హస్తల్లోంచి విడిపించేందుకు విరోచ్చితంగా పోరాటం చేసి అమరులయ్యారాన్నారు. వారి చిత్ర పఠాలకు పూలమాలలు వేసి నివాళులార్పించారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన ఆత్యాగా ధనులను స్మరించుకున్నారు. కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు కార్తీక్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, బాబీ, అధికారి, చరణ్, గణేష్, అరవింద్ రెడ్డి, ఆనంద్, లక్ష్మణ్ తడుతరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ వినాయకుని నిమజ్జన కార్యక్రమం

- మండపం వద్ద ప్రత్యేక పూజలు చేసిన పారిశ్రామికవేత్త పి ఎస్ ఆర్ కె భగవాన్ దంపతులు
- వేలంపాటలో ఐదు లక్షల 65 వేలకు లడ్డు దక్కించుకున్న అనుపమ వెంకటేశ్వరరావు...





కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్లో గల వడ్డేపల్లి ఎంక్లేవ్ వద్ద కొలువుతీరి ఉన్న గణనాధుని అట్టహాసంగా సంక్షేమ సంఘం సభ్యులతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జనం కు తరలించారు. నిమజ్జనానికి ముందు మండపం వద్ద ప్రముఖ పారిశ్రామికవేత్త పి ఎస్ ఆర్ కే భగవాన్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన లడ్డు వేలం పాటలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. వేలంపాటలో వడ్డేపల్లి ఎన్క్లేవ్ కు చెందిన వ్యాపారవేత్త అనుపమ వెంకటేశ్వరరావు పాల్గొని దాదాపు 5 లక్షల 65 వేల రూపాయలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా వినాయక మండప నిర్వాహకులు వెంకటేశ్వరరావు ఇంటి వరకు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించి లడ్డును ఇంటికి చేశారు. అనంతరం స్థానికులు మహిళలు పెద్ద ఎత్తున నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.



వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని స్వాన్ లేక్ అపార్ట్మెంట్స్ లో నెలకొల్పిన లంబోధరుని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాన్ లేక్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జలమండలిలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.. ముఖ్యఅతిథిగా ఎండి అశోక్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జలమండలిలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎండీ అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



ఈ కార్యక్రమంలో ఈడీ మయాంక్ మిట్టల్, ఈఎన్సీ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, ఆపరేషన్స్ డైరెక్టర్-2 స్వామి, పర్సనల్ డైరెక్టర్ సుదర్శన్, సీజీఎంలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యువ కార్మికులు శ్రమ శక్తిని చాటితే సింగరేణికి ఉజ్వల భవిష్యత్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: సింగరేణిలో ప్రస్తుతం 50 శాతం కన్నా ఎక్కువ మంది యువత విధులు నిర్వర్తిస్తున్నారని ,ఈ యువ శక్తి సంఘటితంగా తమ శ్రమ శక్తిని చాటితే కంపెనీకి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, రానున్న ఐదేళ్లలో కంపెనీ 60 వేల టర్నోవర్ ను సాధించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. సింగరేణి భవన్ లో మంగళవారం జరిగిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సింగరేణి వ్యాపార విస్తరణ దిశగా వేగంగా ముందుకు వెళ్తోందన్నారు. ముఖ్యంగా రానున్న రోజుల్లో రాజస్థాన్ లో సోలార్ పవర్ ప్లాంట్, సింగరేణిలో మూసివేసిన ఉపరితల గనుల్లో పంప్డ్ స్టోరేజ్ ప్లాంటు్లు, ఎస్టీపీపీలో మరో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ , ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాక్కు సమీపంలో 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ నిర్మాణం, రాష్ట్రంలో 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ తదితర అనేక వినూత్న ప్రాజెక్టులతో సింగరేణి ఉజ్వల భవితకు పునాదులు వేస్తున్నట్లు తెలిపారు. అయితే సంస్థ అభివృద్ధికి,ఈ ప్రాంత యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగ కల్పనలో కార్మికులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకుల తోడ్పాటు అత్యవసరమ న్నారు. సమష్టిగా లక్ష్య సాధనకు కృషి చేస్తే దేశంలోనే అగ్రగామి సంస్థగా సింగరేణిని ఉన్నత స్థాయిలో నిలపడం సాధ్యమవుతుందన్నారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఉద్యోగులంతా పనిచేయాలని, ఉత్పాదకతను పెంచడం ద్వారా తక్కువ ధరకు బొగ్గు సరఫరా చేయగలుగుతామని, తద్వారా విద్యుత్ వినియోగదారులపై భారాన్ని తగ్గించగలుగుతామన్నారు. పోటీ మార్కెట్ లో నిలదొక్కుకోవాలంటే నాణ్యత, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం. సుభానీ , జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్ అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంలో సీఎండీ ఎన్.బలరామ్



## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం సుభాష్ నగర్ డివిజన్ లాస్ట్ బస్టాప్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజు, వెంకట్ స్వామి, గుబ్బల లక్ష్మీ నారాయణ, ఇస్మాయిల్, అనిల్ కుమార్, అజ్గర్ అలీ, మహిళా నాయకురాలు పద్మజా రెడ్డి, పద్మ, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హిమాయత్ నగర్‌లో కాంగ్రెస్ నాయకుల స్వాగత వేదికలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గణేష్ నిమజ్జనం వేడుకలను పురస్కరించుకొని హిమాయత్ నగర్ డివిజన్ లోని టీవీఎస్ షోరూం వద్ద కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ దంపతులు స్వాగత వేదికలను ఏర్పాటు చేశారు. ఈ వేదికపై నుండి నిమజ్జనానికి ట్యాంక్ బండ్ కు తరలి వెళ్లే విగ్రహాలకు కాంగ్రెస్ కార్యకర్తలు, తను ఏర్పరిచిన ప్రత్యేక టీం తో కలిసి ఆమె ఆహ్వానం పలికారు. గణేష్ విగ్రహాలపై పూలను చల్లుతూ జై బోలో గణేష్ మహరాజ్ కి అనే నినాదాలతో భక్తి వాతాహరణాన్ని కలిగించారు. విగ్రహాలను చూసేందుకు వచ్చిన భక్తులకు పులిహోర, మంచినీటి ప్యాకెట్లను అందిస్తూ డివిజన్ నుంచి తమ వంతు తోడ్పడును అందించారు. భక్తులు ఎటువంటి ప్రమాదం జరగకుండా నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని కాపాడుకోవాలి



కాప్రా మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిస్తూ మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తాలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి.పాలాభిషేకం చేశారు .అనంతరం వారు మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో అలుపు లేని ఉద్యమ పోరాటం చేసి, సావో రేవో తెలాలంటూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో కొట్లాడి తెచ్చుకున్న మన తెలంగాణ రాష్ట్రానికి అస్తిత్వ ప్రామాణాలకు అనుగుణంగా నూతనంగా నిర్మించుకున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయం ముందు ఉద్యమ పోరాటానికి ప్రతీకగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించాలని ఒక స్థలాన్ని ఎంపిక చేసారని, అదే స్థలంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితమైన ఆలోచనతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి సన్నాహాలు చేస్తుందని ఇది హేయమైన చర్యగా ప్రజలు చూస్తున్నారని తెలిపారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లడ్డూ వేలం పాట అదరహో...



నిజాంపేట్ మేజర్ న్యూస్ :వాడవాడల కనివినీ రీతిలో ఓ వైపు గణపతి విగ్రహాల నిమజ్జనం కోసం గణేష్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగుతోంటే.. మరోవైపు అనేక ప్రాంతాల్లో లడ్డూ వేలం పాటలు కొనసాగుతున్నాయి. వినాయక నిమజ్జనానికి ముందు నిర్వహించిన లడ్డూ వేలం పాట అదరహో అనిపించింది. మంగళవారం హరితవనం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, కె ఆర్ సి ఆర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరి రోజు లడ్డు వేలంపాట నిర్వహించడం జరిగినది అందులో భాగంగా గణేష్ పెద్ద లడ్డుని విజయలక్ష్మి సుబ్బారావులు రూ. 3,24,000 వేలం పాటలో దక్కించుకున్నారు. అలాగే మహిళలకు మాత్రమే ప్రత్యేక మహిళ లడ్డుని అనురాధా కృష్ణ మోహన్ రూ.2,75,000 గెలుచుకున్నారు. ఈ సంవత్సరం కొత్తగా యూత్ కు ప్రత్యేకమైన లడ్డును కూడా వేలం పాట నిర్వహించడం జరిగినది. అందులో ఈ సంవత్సరం మొదటిసారిగా యూత్ లడ్డు దబ్బర హర్షవర్ధన్ తండ్రి ఆశా రామానాయుడు, సాయి రెసిడెన్సి రూ. 126000లకు లడ్డును దక్కించుకోవడం జరిగింది. ప్రతి సంవత్సరం నిర్వహించే వెండి కలశంను సౌమ్య పవన్ కుమార్, దుర్గా హెూమ్స్ రూ. 74000 లకు దక్కించుకోవడం జరిగినది. ఈ వేలం పాటలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హరితవనం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, కె ఆర్ సి ఆర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ జనని రెసిడెన్సీ లో నవరాత్రి కొలువైన విఘ్నేశ్వరుని లడ్డు ప్రసాదం ను వేలం పాట లో పాకలపటి గోపాలకృష్ణ ఒక లక్ష పదిహేను వేల రూపాయల కు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గోపాల కృష్ణ మాట్లాడుతూ స్వామి వారి లడ్డు దక్కడం పట్ల సంతోషం తెలియచేస్తూ, ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్ల వేళలా మా కుటుంబానికి ఉంటాయని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జననీ రెసిడెన్సి అధ్యక్షులు సురభి రమేష్ రావు గోపాలకృష్ణ ని శాలువాతో సత్కరించారు.

# హెచ్ఎండిఏలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

## ముఖ్యఅతిథిగా మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుక సందర్భంగా హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఐ.ఏ.ఎస్. ఆధ్వర్యంలో అమీర్పేట్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ జాయింట్ కమిషనర్ కోట శ్రీవత్స, తోపాటు సెక్రెటరీ చంద్రయ్య , చీఫ్ ఇంజనీర్ శ్రీమతి. పరంజ్యోతి, ప్లానింగ్ డైరెక్టర్స్ కె. విద్యధర్ , ఎం. రాజేంద్ర ప్రసాద్ నాయిక్, డైరెక్టర్స్ , జి. వీరా రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్, కె. చంద్రారెడ్డి, ఓఎల్జి బిపిపి ఎస్.జానకి రెడ్డి, డిఎస్పి ఎన్ఫోర్స్మెంట్, మరియు హెచ్ఎండిఏ అధికారులు, ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హైడ్రాలిక్ ట్యూబ్‌ల తయారీ యూనిట్‌ను ప్రారంభించిన గుడ్‌లక్ ఇండియా లిమిటెడ్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : స్పెషలైజ్డ్ ఇంజనీర్డ్ స్టీల్ ఉత్పత్తుల తయారీదారు అయిన గుడ్‌లక్ ఇండియా రెండు వందల కోట్ల రూపాయల పెట్టుబడితో యాభై వేల మెట్రిక్ టన్నుల స్థాపిత సామర్థ్యాన్ని కలిగి ఉన్న హైడ్రాలిక్ ట్యూబ్‌ల తయారీ ప్లాంట్‌ను ప్రారంభించింది. నిర్మాణ యంత్రాలు, తేలికపాటి వాణిజ్య వాహనాలు మరియు ఇతర పారిశ్రామిక పరికరాలలో అప్లికేషన్‌లను కనుగొనే అత్యంత ప్రత్యేకమైన హైడ్రాలిక్ ట్యూబ్‌లు అతుకులు లేని ట్యూబ్‌లకు ప్రత్యామ్నాయంగా పనిచేస్తాయి మరియు దిగుమతులకు ప్రత్యామ్నాయంగా సహాయపడతాయి.సికంద్రాబాద్ లోని బులంద్‌షహర్‌లో ప్రారంభించిన అత్యాధునిక హైడ్రాలిక్ ట్యూబ్‌ల తయారీ ప్లాంట్ వచ్చే ఏడాది జనవరిలో వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించనుంది మరియు ఇది మా టాప్‌లైన్‌ను గణనీయంగా పెంచుతుందని మేము భావిస్తున్నాము. 219 మిమీ వ్యాసం మరియు 15 మిమీ మందం కలిగిన హైడ్రాలిక్ ట్యూబ్‌లు అత్యంత ప్రత్యేకమైనవి మరియు ప్రపంచవ్యాప్తంగా ఈ నాణ్యమైన ట్యూబ్‌ల కోసం తయారీదారులు చాలా తక్కువ మంది ఉన్నందున, దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్‌ల నుండి బలమైన డిమాండ్‌ను మేము ఆశిస్తున్నాము. ఈ సెగ్మెంట్ నుండి రాబడిలో మంచి వృద్ధిని మేము ఆశిస్తున్నామని చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం. సి. గార్గ్ చెప్పారు.



సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి కార్యాలయం దగ్గర కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ తో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బొట్టు విష్ణు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండిలో తలనీలాలు ప్రోగు చేసుకునే హక్కుకు వేలంపాట

★రూ.2.12 లక్షలకు హక్కును దక్కించుకున్న హైద్రాబాద్‌కు చెందిన దుర్గాప్రసాద్

కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 17): కడ్తాల్ మం డలం మైసిగండి మైసమ్మ దేవాలయం ఎదుట ఒక యేడాది కాలంలో తలనీ లాలు ప్రోగుచేసుకునే హక్కుకు మంగళవారం బహిరంగ వేలం కార్య క్రమాన్ని నిర్వహిం చారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోళీ, కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలతల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి దేవాదాయ, ధర్మాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ప్రణిత్‌కుమార్ హాజరై వేలంపాటకు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వేలం పాటకు 5మంది పోటీపడగా హైద్రాబాద్‌కు చెందిన దుర్గాప్రసాద్ అనే వ్యక్తి మైసమ్మ ఆలయం ఎదుట తలనీలాలు ప్రోగుచేసుకునే హక్కును 2లక్షల, 12వేల రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు.

## గంగపుత్రసంఘం గణేష్ ఉత్సవ సమితి లడ్డూ వేలం

### గంగపుత్రసంఘం గణేష్ ఉత్సవ సమితి లడ్డూ వేలం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : సబ్జీ మండి లోని గంగపుత్రసంఘం గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక లడ్డు వేలంపాటలో కుడుముల రాకేష్ 2.16.000/-లకు లడ్డును సొంతం చేసుకున్నారు గంగపుత్ర సంఘం ఈ సందర్భంగా అధ్యక్షులు అనందేశి విజయ్ కిషోర్ ప్రధాన కార్యదర్శి ఆనందేశి వేణు బాబు,గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు నాసా వినయ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి ఎంకర్ల లవన్ గణేషు ఉత్సవ సమితి మరియు గంగపుత్ర సంఘం సభ్యులు కుడుముల రాకేష్ నీ ఘనంగా సన్మానం చేశారు. గత ఐదు సంవత్సరాల నుండి ఈ యొక్క గణేష్ లడ్డుని కుడుముల రాకేష్ కైవసం చేసుకోవడం విశేషం

## చిక్కడపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన ఎస్ఆర్ఓ శ్రీనివాస్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళ వారం చిక్కడపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రాంగణంలో ఎస్.ఆర్.ఓ. శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఏగుర వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఫలాలను అర్హులైన ప్రజలవద్దకే తీసుకువచ్చేందుకే ప్రజా పాలన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందన్నారు.

## రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన కార్యదర్శి మహ్మద్ షాహబుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నాంపల్లి గృహకల్పలోని రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ కార్యాలయంలో కమీషన్ ఇన్‌ఛార్జీ సెక్రెటరి మహ్మద్ షాహబుద్దీన్ పాల్గొని జాతీయ జెండాను ఏగురవేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిజిఓ,టిఎన్‌జిఓ ఉద్యోగులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్ బెస్కామ్ కోసం 11 పబ్లిక్ ఈ.వి ఛార్జింగ్ స్టేషన్‌లను ఇన్‌స్టాల్ చేయడానికి ఆర్డర్ పొందింది

SERVOTEC smart power solutions

సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతదేశపు అతిపెద్ద ఈ.వి ఛార్జర్ తయారీ సంస్థ సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్, బెంగళూరు ఎలక్ట్రిసిటీ సప్లై కంపెనీ లిమిటెడ్ బెస్కాం నుండి 11 డి.సి ఫాస్ట్ ఈ.వి ఛార్జింగ్ స్టేషన్‌లను నిర్మించడానికి గణనీయమైన ఒప్పందాన్ని పొందింది. ఈ ఒప్పందంలో కర్నాటక అంతటా 11 ప్రాంతీయ రవాణా కార్యాలయం ప్రాంగణంలో సర్వోటెక్ పబ్లిక్ ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ స్టేషన్‌లను ఇన్‌స్టాల్ చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ ఎలక్ట్రిక్ వాహనాల కోసం ఛార్జింగ్ అవస్థాపనను గణనీయంగా పెంచుతుంది, కర్నాటకలోని వివిధ ప్రాంతాలలో ఈ.వి యజమానులు తమ వాహనాలను ఛార్జ్ చేయడానికి మరింత సౌకర్యవంతంగా ఉంటుంది.సర్వోటెక్ ప్లానింగ్ మరియు డిజైన్ నుండి ఫైనల్ ఇన్‌స్టాలేషన్ వరకు మొత్తం ప్రాజెక్ట్ ఎగ్జిక్యూషన్‌ను నిర్వహిస్తుంది. ప్రతి అర్.టి.వో స్థానంలో ఈ.వి ఛార్జింగ్ స్టేషన్‌ల ఇన్‌స్టాలేషన్ కోసం సమగ్ర ప్రణాళికను అభివృద్ధి చేయడం, సరైన ప్లేస్‌మెంట్ మరియు సామర్థ్యాన్ని నిర్ధారించడం ఇందులో ఉంది. ఖచ్చితమైన భద్రత మరియు పనితీరు ప్రమాణాలకు అనుగుణంగా అధిక-నాణ్యత ఛార్జింగ్ స్టేషన్‌లు తయారు చేయబడతాయి, పరీక్షించబడతాయి మరియు తనిఖీ చేయబడతాయి. అదనంగా, సర్వోటెక్ వారంటీ మద్దతును అందిస్తుంది మరియు అవసరమైన అన్ని విద్యుత్ కనెక్షన్లు మరియు విద్యుత్ సరఫరా ఏర్పాట్లను నిర్వహిస్తుంది.సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్ డైరెక్టర్ సారిక భాటియా మాట్లాడుతూ, "బెస్కామ్ కోసం ఈ ప్రాజెక్ట్‌లో పని చేస్తున్నందుకు మేము సంతోషిస్తున్నామన్నారు.



కాప్రా మేజర్ న్యూస్ , తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురం చౌరస్తాలో డివిజన్ బిజెపి అధ్యక్షులు డి నాదం, జిల్లా బిజెపి యువ మోర్చా అధ్యక్షులు చెల్లా ప్రభాకర్ పార్టీ జెండా ను ఎగుర వేశారు ఈ కార్యక్రమంలో , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీసీ మోర్చా ఉపాధ్యక్షులు రేగొండ వెంకటేశ్వర్లు, ఉప్పల్ అసెంబ్లీ మీడియా సెల్ కన్వీనర్ తాళ్ల ఆనంద్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా మోర్చా కన్వీనర్ కె నాగమణి , చర్లపల్లి డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ,సీనియర్ నాయకులు సహదేవ్ గౌడ్, చర్లపల్లి డివిజన్ బిజెపి ఉపాధ్యక్షులు. జనార్దన్ బీసీ మోర్చా డివిజన్ ఉపాధ్యక్షులు బోళ్ళ శ్రీనివాస్, సీనియర్ నాయకులు రత్నపురం వెంకటేష్, అప్పి (శ్రీధర్) నాయి పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి



ఉంగుటూరు, మేజర్ న్యూస్: ఉంగుటూరు మండలం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అనుపోజు వీరవెంకట బ్రహ్మం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఉంగుటూరు గ్రామంలో రైతు బజార్ నందు ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి నెల్లూరి వీరవెంకట సత్యనారాయణ మూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరిపాక వెంకటేశ్వర్‌రావు, కార్యనిర్వహణాధికారి నిడదవోలు శ్యామ్‌ప్రసాద్, యువత అధ్యక్షులు నిడదవోలు సత్యరవితేజ, వానపల్లి వీర్రాజు, ముసినాని సూర్యనారాయణ, మిలపాక ప్రసాద్, వల్లూరి యయ్యేశ్వర్‌రావు, కొత్తలంక ప్రసాద్, క్రొవ్విడి రవిశంకర్, మరడాని వీరబ్రహ్మం, దివిలి రాంబాబు, కొండపల్లి ఆంజనేయులు, అనుపోజు బ్రహ్మజీ, మల్లోజు రాంబాబు, కొక్కొండ రాంబాబు, మండల విశ్వబ్రాహ్మణ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అధ్యక్షులు అనుపోజు వీరవెంకటబ్రహ్మం మాట్లాడుతూ పంచభూతాలతైన భూమి, గాలి, నీరు, అగ్ని, ఆకాశం లేన ప్పుడే విశ్వకర్మ తనంతతాను సృష్టించుకొని విశ్వాన్ని సృష్టించి, జీవరాసులను సృష్టించి జీవించడానికి ఆధార పురుషుడయ్యారు, అటువంటి విశ్వకర్మ భగవాన్ పుట్టినరోజు అధికారికంగా సెలవు ప్రకటించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. సత్య యుగంలో దేవతల కోసం లోకాన్ని స్వర్గలోకాన్ని, త్రేతాయుగంలో శివునికోసం సువర్ణలంబ్‌ను, ద్వాపర యుగంలో ద్వారకా నగరాన్ని, కలియుగంలో హస్తినాపురాన్ని, ఇంద్రప్రస్థ నగరాలను నిర్మించిన విశ్వకర్మ భగవాన్‌కు నమస్కారములు తెలిపారు.